నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
చిత్తూరు తిరుపతి
మంగళవారం 24 ఫిబ్రవరి 2026
పేజీలు 10



## తెగుళ్ల దాడికి రాలిపోతున్న

# మామిడి పూత



**మందులు పిచికారి చేసినా నిలవక అన్నదాత విలవిల**

**దిగుబడులపై ప్రభావం**

**తెగుళ్ల దాడికి దూసుకుపోతున్న మామిడి పూత**

**దిగుబడులపై ప్రభావం**



**వి.కోట, మేజర్‌న్యూస్:** మామిడీ రైతన్న ఈ ఏడాది తగుళ్లు కోలుకోని దెబ్బతీస్తున్నాయి. చెట్లకు వచ్చిన పూతను చూపి గంతు లేసిన అన్నదాత ఆనందం అంతలోనే ఆవిరైపోయింది. విరబూసే చెట్లుపై తెగుళ్లు విజృంభించటంతో పూత పిందెదశకు చేరకుండానే రాలిపోతోంది. నివారణకు లెక్కకుమించి మందులు వాడేస్తున్న పూత నిలవటం లేదని అన్నదాత విలవిల్లాడుతున్నారు.

**అన్నదాతకు ఆదిలోనే ఎదురు దెబ్బ...** ఈ సీజన్లో వచ్చిన పూత ఇలా వచ్చి అలా రాలిపో తుండటంతో రైతులకు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. చిత్తూరు జిల్లాలోని, వి.కోట మండలం పలమనేరు నియోజకవర్గం వేళ్ళ ఎకరాల్లో మామిడి సాగు చేస్తున్నారు. గతంలో దిగుబడులు ఉంటే ధరలు లేకపోవడం, రెండు సరీగా ఉంటే ప్రకృతి వైపరీత్యాలతో రైతులు వరుస నష్టాలు చవిచూ శారు. ఈ ఏడాది ఫిబ్రవరి మొదటి వారం నుండి ఒక్క సారిగా విరబూసిన మామిడిపూతతో అన్నదాత మిగతా 2లో

## ముక్కంటి మహాశివరాత్రి

# బ్రహ్మోత్సవాలు విజయవంతం



**ఈఓ టి.బాపిరెడ్డి**

**సామాన్య భక్తులకే మొదటి ప్రాధాన్యత ఇచ్చాం**

**ఆర్డీఓ ఎం.భానుప్రకాశ్ రెడ్డి**

**మహాశివరాత్రి రోజున 1.30 లక్షల మందికి దర్శనం**

**అభినందన సభలో దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్**



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలు సమిష్టి కృషితో వైభవంగా, విజయవంతంగా ముగిశాయని ఆలయ కార్యనిర్వహణాధికారి టి. బాపిరెడ్డి హర్షం వ్యక్తం తెలిపారు. ఫిబ్రవరి 10వ తేదీ నుంచి 23 వతేదీ వరకు జరిగిన ఈ వేడుకలు దిగ్విజయంగా పూర్తికావడంతో సోమవారం బ్రహ్మగుడి ఆవరణలో అధికారులు, సిబ్బంది, మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతాపూర్వక సన్మానం కార్యక్రమం నిర్వహించారు.



**సామాన్యుడికే దేవుని దర్శనంలో ప్రాధాన్యత**

సమావేశంలో ఈఓ బాపిరెడ్డి మాట్లాడుతూ ముక్కంటి కృపతో ఈఏడాది బ్రహ్మోత్సవాలను అద్భుతంగా మిగతా 5లో

## జిల్లాలో ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

**తొలిరోజు పరీక్షలకు 30,217 మంది హాజరు**

**798 మంది గైర్హాజరు : ఆర్ఐఓ**

4 లో

జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 30,217 మంది విద్యార్థులు హాజరయ్యారు.











## శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి రాజీ లేదు

**చంద్రగిరి, భాకరాపేట పోలీస్ స్టేషన్లను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా పోలీస్ శాఖలో శాంతిభద్రతల పర్యవేక్షణను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు చంద్రగిరి, భాకరాపేట పోలీస్ స్టేషన్‌ను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా స్టేషన్‌లో నమోదైన పెండింగ్ కేసుల వివరాలను సమగ్రంగా పరిశీలించి, వాటి విచారణ పురోగతిని అధికారులను అడిగి మిగతా 2లో

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 443 అర్జీలు

**ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)కు వచ్చిన అర్జీదారుల సమస్యలపై సకాలంలో పరిష్కారం చూపాలి**

**జిల్లా కలెక్టర్ డా ఎస్.వెంకటేశ్వర్**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ప్రజాసమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) లో జిల్లా కలెక్టర్ అర్జీదారుల వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. పీజిఆర్ఎస్‌లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఎ ఓపెనింగ్ లేకుండా అర్జిదారుడు సంతృప్తి చెందేలా అర్జీలకు పరిష్కారం చూపాలన్నారు. పీజిఆర్ఎస్‌లో వచ్చు అర్జీలపై నిర్లక్ష్యంవహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.గోవిందరావు, జిల్లా రెవెన్యూ అధికారి జి.నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు దేవేందర్ రెడ్డి, శివశంకర్ నాయక్, రోజ్మాండ్‌లతో కలసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో సిబ్బంది రసీదులు అందించారు.



## ఉన్నత పాఠశాలకు బెంచీలు వితరణ

**గూడూరు, మేజర్‌న్యూస్:** రోటరీక్లబ్ ఆధ్వర్యంలో తండ్రి బొమ్మిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి జ్ఞాప్తకార్థం ఉన్నత పాఠశాలకు బెంచీలు వితరణ చేశారు. సోమవారం ఉదయం బాలాయపల్లి మండలం వెంగమాంబపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో బొమ్మిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి 8వ వార్షికోత్సవం సందర్భంగా కుమారులు పిడిజి బొమ్మిరెడ్డి సురేంద్రరెడ్డి దాతృత్వంతో పాఠశాలకు 35బెంచీలను అందజేశారు. ఆయన మాట్లాడుతూ పేదరికాన్ని దూరం చేసేది విద్య మాత్రమేనని, ప్రతి విద్యార్థి చిన్నతనం నుండే తమ కుటుంబ పరిస్థితులను తెలుసుకుని చక్కగా చదువుకొని అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో పిడీజి మునిగేష్, కార్యదర్శి మల్లు విజయ్ కుమార్ రెడ్డి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎన్ బాలకృష్ణం రాజు, హెచ్ఎం సుమతి, మయూరి శ్యామ్‌యాదవ్, సురేష్ రెడ్డి, పి వెంకట కృష్ణయ్య, రఘురామిరెడ్డి, కిరణ్ చక్రవర్తి, బలరామిరెడ్డి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యుత్ ఘాతానికి రైతు మృతి

**బాలాయపల్లి, మేజర్‌న్యూస్:** మండలంలోని వాక్యం గ్రామానికి చెందిన కొమ్మి గెరటయ్య(57) అనే రైతు విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందాడు. స్థానికులు ధనం మేరకు గెరటయ్య సోమవారం ఉదయం మోటారు వేసేందుకు సమీపంలోని పొలాల్లో కి వెళ్లారు. మోటారు వద్ద ప్రమాదవ శాత్తు విద్యుత్ షాక్‌కు గురై కుప్ప కూలి పోయాడు. గెరటయ్య బార్య ఎన్ని సార్లు పోన్ చేసినా తీయక పోవడంతో ఓ యువకుడికి చెప్పి చూడమని చెప్పడంతో యువకుడు వెళ్లి చూసేసరికి మృతి చెంది ఉన్నాడు. సమాచారం అందుకున్న ఎసై గోపీ సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించి వివరాలు సేకరించారు. విద్యుత్ ఎఈ ఏడుకొండలు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలి చారు. గెరటయ్య వాక్యం గ్రామంలో టీడీపీ పార్టీ లో క్రియశీలంగా పనిచేసేవారు. గెరటయ్య మృతి పార్టీకి తీరని లోటని టీడీపీ మాజీ మండలపార్టీ అధ్యక్షులు రాయి మస్తాన్ నాయుడు అన్నారు. సమాచారం తెలుసుకున్నా ఆయన సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి విచారం వ్యక్తం చేశారు. గెరటయ్య మృతితో గ్రామంలో విషాధ చాయలు అలుముకున్నాయి.

## స్వర్ణనంది అవార్డు అందుకున్న డాక్టర్ మురుగన్

**పలమనేరు మేజర్‌న్యూస్:** ఆదివారం రాత్రి 9 గంటలకు హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని ప్రసాద్ ల్యాబ్ ఆడిటోరియంలో ఆదర్శ కళా నిలయం చైర్మన్ ప్రకాష్ ఆధ్వర్యంలో సినిమా మరియు టీవీ నటులు రాజేంద్ర, నగేష్ ప్రీతీ, కీర్తి, శృతి చౌదరి, నిర్మాతలు నిరంజన్, రాందాస్ నాయుడు డైరెక్టర్ విశ్వం గారితో పాటు పలమనేరు పట్టణం ఘంటా ఊరుకు చెందిన తిరుపతి గంగమ్మ గుడి చైర్మన్, డాక్టర్ ఆర్. మురుగన్‌ను కూడా ముఖ్యఅతిథిగా ఆహ్వానించి,ఇంకా ఎంతో మంది కాళాకారుల ముఖ్య అతిధులుగా ఆహ్వానించి నిర్వహించిన సమావేశంలో నాకు స్వర్ణ నంది అవార్డు ప్రధానం చేశారన్నారు. 2014 నుంచి సినిమా నటులకు కూడా నంది అవార్డు ఇవ్వడం ప్రభుత్వం నిలిపి వేసిందని ఇలాంటి తరుణంలో సినిమా నటులతో పాటు సామాజిక సేవలశీదిస్తున్న మా లాంటి వారిని కూడా గుర్తించ్చి ఈ అవార్డు ఇవ్వడం మాకు పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నామన్నారు. ఈ అవార్డు అందుకున్నందుకు పట్టణంలోని ప్రజలు స్నేహితులు అభిమానులు వర్షం వ్యక్తం చేశారు.



## ఉద్యోగుల సంఘం అధ్యక్షుడుగా లక్ష్మణ్

**పెళ్లకూరు మేజర్‌న్యూస్:** నాయుడుపేట రూరల్ తహసీల్దార్ కార్యాలయంలో గ్రామ సర్వేయర్ల ఉద్యోగుల సంఘం సూళ్లూరుపేట డివిజన్ బాడీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో సూళ్లూరుపేట డివిజన్ అధ్యక్షుడిగా పల్లామాల లక్ష్మణ్ బాబు ఎన్నికయ్యారు. గ్రామ సర్వేయర్ సంఘం డివిజనల్ ఎన్నికల అధికారి విజయ్ ప్రకాష్, మరియు సహాయకులు ఎన్నికల అధికారి రాజా ఆధ్వర్యంలో ఈ ఎన్నికలు నిర్వహించారు. లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ సర్వేయర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. డివిజనల్ అధ్యక్షుడిగా ఎన్నికైన లక్ష్మణ్ బాబుకు తోటి ఉద్యోగులు అభినందనలు తెలియజేశారు.



## తలకోన శ్రీ సిద్దేశ్వర స్వామి హుండీ ఆదాయం లెక్కింపు

**యర్రావారి పాలెం, మేజర్‌న్యూస్:** మండలంలోని నెరబైలు గ్రామంలోని తలకోన వెలసిన సిద్దేశ్వరస్వామి దేవస్థానములో సూళ్లూరు పేట చెంగాళమ్మ పరమేశ్వరి ఆలయ అసిస్టెంట్ కమీషనర్ బి.ప్రసన్న లక్ష్మీ పర్యవేక్షణలో హుండీను లెక్కేశారు. హుండీ లెక్కింపులో భాగంగా 26 రోజులకు గాను రూ.6,46,865 ఆదాయము వచ్చిందన్నారు. అలాగే అన్నదానము హుండీ ద్వారా రూ.18,122లు వచ్చాయని తలకోన సిద్దేశ్వర స్వామి పాలకమండలి చైర్మన్ జె.సోమనాథ రెడ్డి, పాలక మండలి సభ్యులు, జి.రాజన్న, సిరివేలు రమేష్, ఎం.శశికళ, జి.రాజేశ్వరి, ఎన్.ఇందిరా, చెంగమ్మ, శోభా, కె.చలపతి, ఎం.ఈశ్వరయ్య, ఎక్స్ అఫిషియో ఎ.సత్య ప్రసాద్ శర్మ, ముఖ్య అర్చకులు ఎ.శివ ప్రసన్న శర్మ, కార్యనిర్వహణాధికారి సి.రవీంద్ర రాజు లు తెలియజేశారు.



## తెగుళ్ల దాడికి రాలిపోతున్న మామిడి పూత

(మొదటిపేజీ తరువాయి)

ముఖాల్లో ఆనందు విరబూసింది అయితే వారం రోజుల్లో వ్యవధిలోనే వచ్చిన పూత వచ్చినట్లు రాలిపోవడంతో ఏం చేయాలో దిక్కతోచని స్థితిలో రైతులు ఇబ్బంది పడుతున్నారు.

**మామిడిని మింగేస్తున్న నల్లతామర...** గడిచిన ఐదేళ్లుగా మిచ్చి పంటను దెబ్బతీస్తున్న నల్ల తామర ఈ ఏడాది మామిడిని ఆశించి తీవ్రంగా నష్టం చేస్తోంది.పూతలోకి చేరిన నల్లతామర పురుగులు రసం పీల్చటంతో పిందె దశకు చేరకుండానే పూర రాలిపోతోంది. దీంతో పాటు తేనేమును తెగులు ఉధృతి ఈ ఏడాది ఎక్కువగా కనిపిస్తోంది. ఫలితంగా ఈ రోజు విరబూసిన పూత వారంరోజుల వ్యవధిలో నల్లగా మాడిపోతండని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిఏడాది ఒకటి,రెండుసార్లు మందులు పిచికారి చేస్తే సరిపోయేదని ఈ ఏడాది ఇప్పటికి 5సార్లు దసలవారీగా మందులు వీచికారి చేసినా మార్పు కనిపిం చటం లేదని వి.కోట మండల పలమనేరు నియోజకవర్గ రైతులు చల్లపల్లి నరసింహమూర్తి, కొంతమంది రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ఎకరానికి రూ.2వేలు అదనంగా ఖర్చు చేయాల్సి వస్తోందని. చెబుతున్నారు.

**దిగుబడులపై తీవ్ర ప్రభావం...** వచ్చిన పూత వచ్చినట్టు రాలిపోవడంతో ప్రధానంగా దిగుబడులపై ప్రభావం పడుతుందని. అన్నదాతలు అవేదన వ్యక్తం చేస్తున్నారు. కౌలు రైతులు ఇప్పటివరకు లక్షలు వెచ్చింది. తోటలో అభివృద్ధి చేయగా పూత దశలో అదనంగా



మందులు పిచికారి చేస్తున్నారు. దీంతో పెట్టుబడి విపరీతంగా పెరుగుతోందని రైతులు వాపో తున్నారు.గడిచిన ఐదేళ్లలో ఒక్కసారి కూడా తమకు మామిడి చెట్లకు విరబూసిన పూత, తెగుళ్ల దెబ్బకు ఎండిపోతున్నాయి.పెట్టుబడులు రాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### సస్యరక్షణ చర్యలు చేపట్టాలి..
### మౌనిక ఉద్యాన శాఖ అధికారి వి.కోట

పూతను రక్షించుకునేందుకు రైతులు వెంటనే సంరక్షణ చర్యలు చేపట్టాలి. నల్లతామర నివారణకు ఎసి పేట్, సిప్రానిల్ గ్రా లీటరు నీటిలో కలిపి పిచికార చేయాలి.తేనే మందు పురుగు నివారణకు బ్యూఫ్రోపి జెన్ 15గ్రా లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.పిందె దశలో ఉన్నపుడు క్లోరిపైరిఫాస్ 25 గ్రా లీటరు నీటిలో కలిపి పిచికారి చేయటం వల్ల టెంకి పురుగు ఆశించకుండా ఉంటుంది. పండుకు ఈగ సోకకుండా ఈగ బుబ్బలు, ఫ్రూట్ కవర్స్ వినియోగించాలి.

## శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి రాజీ లేదు

(మొదటిపేజీ తరువాయి)

తెలుసుకున్నారు. కేసుల దర్యాప్తులో వేగం పెంచాలని, ప్రజలకు న్యాయం సమయానికి అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. విచారణలో నిర్లక్ష్యం ఏ మాత్రం సహించబోమని, బాధితులకు సమయానుకూల న్యాయం అందించడం పోలీసుల ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు. అదేవిధంగా స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంటున్న వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించి, శాంతిభద్రతల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని హెచ్చరించారు. ప్రజల భద్రతే ప్రథమ కర్తవ్యమని, ప్రతి



అంశాన్ని అప్రమత్తంగా పర్యవేక్షించాలని సూచించారు.ప్రస్తుతం వేసవి కాలం ప్రారంభమైన నేపథ్యంలో రాత్రి వేళల్లో నైట్ బీట్‌లను పెంచాలని, సున్నిత ప్రాంతాల్లో గస్తీని మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు.అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచి, అసాంఘిక కార్యకలాపాలకు తావు లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామస్థాయిలో సమాచారం సేకరణ వ్యవస్థను బలోపేతం చేసి, ప్రజలతో సమన్వయం పెంచాలని పేర్కొన్నారు. భాకరాపేట పరిధిలో ఘాట్ రోడ్లు ఉండటం వల్ల తరచూ రోడ్డు ప్రమాదాల అవకాశాలు ఉన్న నేపథ్యంలో, ప్రత్యేక రోడ్ సేఫ్టీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఘాట్ రోడ్లలో స్పీడ్ కంట్రోల్ చర్యలు, హెచ్చరిక బోర్డులు, ప్రమాదకర మలుపుల వద్ద ప్రత్యేక నిఘా, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, రాత్రి గస్తీ బలోపేతం చేయాలని సూచించారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా వాహన తనిఖీలు క్రమం తప్పకుండా నిర్వహించి, ఓవర్ స్పీడ్, నిర్లక్ష్య డ్రైవింగ్, మద్యం సేవించి వాహనం నడపడం వంటి నిబంధనల ఉల్లంఘనలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇకపై ప్రతి పోలీస్ స్టేషన్‌లో రికార్డు నిర్వహణ, సిబ్బంది హాజరు, స్పందన సమయం, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం వంటి అంశాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుందని, ప్రజలకు భద్రత కల్పించడంలో ఎలాంటి రాజీ ఉండదని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.

## ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభం

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** పుత్తూరు పట్టణంలో ఇంటర్మీడియట్ పరీక్షలు సోమవారం ఉదయం 9 గంటలకు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండల పరిధిలో మొత్తం ఐదు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ పరీక్షలకు మొత్తం 1,747 మంది విద్యార్థులు నమోదు కాగా, 1,704 మంది హాజరయ్యారు. అన్ని పరీక్ష కేంద్రాలు కలిపి మొత్తం 43 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. శ్రీవేద జూనియర్ కాలేజీ, హిమజా జూనియర్ కాలేజీ, సాయి జ్యోతి జూనియర్ కాలేజీ, ఎస్.ఆర్.ఎస్ జూనియర్ కాలేజీ, గర్ల్స్ జూనియర్ కాలేజీలను పరీక్ష కేంద్రాలుగా ఏర్పాటు చేశారు. పరీక్షల నిర్వహణ ప్రశాంతంగా సాగిందని అధికారులు తెలిపారు.

## ప్రమాణ స్వీకారం చేసిన శ్రీ వేశాలమ్మ ఆలయ పాలకమండలి సభ్యులు

**తిరుపతి, మేజర్ న్యూస్:** తిరుపతి నగరంలోని శ్రీ వేశాలమ్మ ఆలయ పాలకమండలి చైర్మన్ జగదీష్‌తో పాటు పాలక మండలి సభ్యులు అమ్మవారి ఆలయంలో సోమవారం ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. ఆలయ పాలకమండలి సభ్యుల చేత టెంపుల్ ఇన్స్పెక్టర్ ఫణి రాజా, ఆలయ ఈవో మునిశేఖర్‌లు ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన పాలక మండలి సభ్యులకు టెంపుల్ ఇన్స్పెక్టర్, ఈఓ మునిశేఖర్లు అభినందనలు తెలిపారు. అనంతరం మీడియాతో చైర్మన్ జగదీష్ మాట్లాడుతూ అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పాలకమండలి పనిచేస్తుందని చెప్పారు. పాలకమండలి రెండు సంవత్సరాల పాటు పదవిలో కొనసాగనున్నారు. పాలక మండలి సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన వారిలో రంగన్న గారి గురుప్రసాద్ (బాలు), పి.శ్రీనివాసులు, సి.మధుర మీనాక్షి, సి.వాణి, కె.గంగారాణి, ఎం.నీలావతి, టి.జయంత్, కె బాలాజీ, డి.సుకుమార్ ఉన్నారు.



## బాధిత మహిళకు రాజనేని ఆర్థిక సాయం

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు రెండవ పట్టణంలోని ఇందిరా నగర్‌కు చెందిన చొక్కాల సంపూర్ణమ్మ అనే గిరిజన మహిళకు రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ ఆర్థికసాయం అందించింది. రెండు రోజుల క్రితం కూలిపనికి వెళ్లి తిరిగిభర్తతో సైకిల్‌పై ఇంటికి వస్తున్న సమయంలో జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడింది. వైద్యం చేయించేందుకు ఆమె కుటుంబ సభ్యులు తిరుపతిలోని రుయా హాస్పిటల్లో చేర్పించారు. పేద కుటుంబం అవడంతో స్థానికుల సమాచారంతో రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు రాజనేని శ్రీనివాసులు నాయుడు వెంటనే స్పందించి 20వేల రూపాయలను ట్రస్ట్ సభ్యులు బాబు, భాస్కర్ల ద్వారా తిరుపతి వైద్యశాలలో ఉన్న బాధితులకు అందజేశారు.



## ప్రాంతీయ వైద్యశాలకు ఫిజియోథెరఫీ పరికరాలు

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరులోని ప్రాంతీయ వైద్యశాలకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రూ.5లక్షల అత్యాధునిక ఫిజియోథెరపీ పరికరాలను అందించారు. సోమవారం ఉదయం ఏర్పాటు చేసి కార్యక్రమంలో పిడిజి బొమ్మిరెడ్డి సురేంద్రరెడ్డి పరికరాలను ప్రారంభించారు. క్లబ్‌అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా రోటరీ క్లబ్ నిరంతరాయంగా అనేక సేవా నిర్వహిస్తూ ఉంటుందన్నారు. రోటరీ ఫౌండేషన్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెంట్ షరీనా బేగం, పిడిజి మునిగేష్, కార్యదర్శి మల్లు విజయ్ కుమార్ రెడ్డి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎన్.బాలకృష్ణం రాజు, మయూరి శ్యామ్‌యాదవ్, సురేష్‌రెడ్డి, పి.వెంకట కృష్ణయ్య, రఘురామిరెడ్డి, కిరణ్ చక్రవర్తి, బలరామిరెడ్డి, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఔషధ వనం విస్తరణ పనులు ప్రారంభం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జాతీయ సంస్కృతి విశ్వవిద్యాలయంలో ఔషధ వనం మొక్కల తోటవిస్తరణ పనులు సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వర్సిటీ విసి ప్రొఫెసర్ జిఎస్ఆర్ కృష్ణమూర్తి హాజరై పూజా కార్యక్రమాలు చేపట్టి ఔషధ వనం విస్తరణ పనులను విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గత ఏడాది ఏప్రిల్ 24న విశ్వవిద్యాలయ ఆరోగ్యకేంద్ర ప్రాంగణంలో ప్రారంభించిన ఔషధవనం విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు గుర్తు చేశారు. ఇందులో భాగంగా ఈ ఔషధ వనం విస్తరణ ద్వారా మరిన్ని ఔషధ మొక్కలను చేర్చనున్నట్లు తెలిపారు. అలాగే జ్యోతిష్యం ఆయుర్వేదాన్ని సమన్వయం చేసే "నక్షత్ర వనంను ఏర్పాటు చేయనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్‌మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బాలదత్తాత్రేయ, డాక్టర్ శ్వేత, ప్రొఫెసర్ జెబీ చక్రవర్తి, ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ సి చిరంజీవి, విశ్వవిద్యాలయ ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.



## డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఆదేశాల మేరకు, తిరుపతి ట్రాఫిక్ డీఎస్పీ పర్యవేక్షణలో తిరుపతి పట్టణ పరిధిలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో మద్యం సేవించి వాహనం నడుపుతున్న 16 మంది వాహనదారులపై కేసులు నమోదు చేయబడినవి. అదేవిధంగా ట్రాఫిక్ అంతరాయం కలిగించే విధంగా నిబంధనలు ఉల్లంఘించిన మరో 20 మంది పై కూడా కేసులు నమోదు చేసారు. వాహన తనిఖీల అనంతరం, 1వ స్పెషల్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టు, తిరుపతిలో ధనలక్ష్మి సమక్షంలో విచారణ జరగగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో 16 మందికి ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున మొత్తం రూ.1,60,000 జరిమానా విధించారు. ట్రాఫిక్ అంతరాయం కలిగించిన 20 మందికి ఒక్కొక్కరికి రూ.500 చొప్పున మొత్తం రూ.10,000 జరిమానా విధించారు.

## సైబర్ క్రైమ్ మోసాలు పట్ల అప్రమత్తంగా ఉండాలి

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** ఆర్‌బిఐ సౌజన్యంతో పుత్తూరు విడ్స్ ఆర్థిక అక్షరాస్యత కేంద్రం బృందం ఎస్బిఆర్ పురం పంచాయతీలోని స్పెషల్‌క్యాంప్ నిర్వహించి సామాజిక భద్రతా పథకాలు సురక్షా భీమ్, జీవిత బీమా, సుకన్య సమృద్ధియోజన పైన, అటల్ పెన్షన్‌యోజన పైన, ఎన్‌పిఎస్, సైబర్‌మోసాలు పట్ల, అవగాహన కల్పించారు. సీఎఫ్ఎల్ కౌన్సిలర్ బాబు మాట్లాడుతూ డిజిటల్ అరెస్టు గూర్చి చెబుతూ డబ్బు దోపిడీకి ఇదొక రకమైన స్కామ్ జాగ్రత్త వహించాలనీ, డెబిట్ కార్డ్ పిన్, సివివి నంబర్, పాస్వర్డ్ ఎవరికి షేర్ చేయరాదని , అలా మోసాలు జరిగినప్పుడు సైబర్ క్రైమ్ నెంబర్ 1930 ఫిర్యాదు చేయాలంటూ తెలియచేశారు. డిజిటల్ బ్యాంకింగ్ సర్వీసులు వినియోగించుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలని, అందు కోసమే ఆర్థిక అక్షరాస్యత కేంద్రం క్లస్టర్ ఒకటి ఏర్పాటు చేశారని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పీఎంఎస్బివై-10, పీఎంజేజీబివై-5 పాలసీ ఎన్రోల్మెంట్ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీజీబీ బ్యాంకు బ్రాంచ్ మేనేజర్ కిరణ్ కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ వెలుగు సీసీ శివాజీ, కౌన్సిలర్లు కె.బాబు, వి.బాల సుబ్రమణ్యం రాజు ఎం.హేమాద్రి పాల్గొన్నారు.



# జాతీయ అయోడిన్ లోప నియంత్రణ కార్యక్రమం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లాలో జాతీయ అయోడిన్ లోప నియంత్రణ కార్యక్రమం కింద 2025-26 సంవత్సరానికి సంబంధించిన అయోడిన్ లోప వ్యాధుల సర్వేను జిల్లా వైద్య ఆరోగ్య అధికారి ఆధ్వర్యంలో శాస్త్రీయ విధానంలో నిర్వహించారు. జిల్లాలో శాస్త్రీయ నమూనా పద్ధతిలో ఎంపిక చేసిన 30 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఈ సర్వే చేపట్టబడింది. ఎంపిక చేసిన పాఠశాలల్లో 6 నుండి 12 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులపై పరిశీలనలు నిర్వహించబడ్డాయి. సర్వేలో భాగంగా మెడికల్ ఆఫీసర్లు స్వయంగా విద్యార్థుల మెడను పరీక్షించి గోయిటర్ (గళగ్రంథి వాపు) స్థితిని అంచనా వేశారు. ఎంపిక చేసిన విద్యార్థుల ఇళ్ల నుండి వంటలో ఉపయోగిస్తున్న ఉప్పునమూనాలు సేకరించారు. కొంతమంది విద్యార్థుల నుండి మూత్రనమూనాలు సేకరించి ప్రయోగశాలకు పంపించారు. ఈ సర్వే ద్వారా జిల్లాలో అయోడిన్ లోప పరిస్థితిపై ఖచ్చితమైన సమాచారం సేకరించి, రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించబడుతుంది. సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచబడుతుంది. అయోడిన్ లోపం వల్ల పిల్లల్లో మానసిక వికాసం మందగించడం, శారీరక ఎదుగుదలలో ఆలస్యం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఇటువంటి ఆరోగ్య కార్యక్రమాలకు సహకరించాలని జిల్లా వైద్యారోగ్య అధికారి కోరారు.



## వెటర్నరీ కళాశాలకు కూలర్, డీప్ ఫ్రీజర్ విరాళం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీ వెటర్నరీ విశ్వవిద్యాలయంకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సంస్థ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) నిధుల ద్వారా కాలేజ్ ఆఫ్ వెటర్నరీ సైన్స్ బాలుర వసతి హాస్టల్‌కు 500 లీటర్ల డబుల్ డీప్ ఫ్రీజర్, 80 లీటర్ల వాటర్ కూలర్ విరాళంగా ఇచ్చారు. ఈ మేరకు సోమవారం యూనియన్ బ్యాంకు అధికారులు, అసోసియేట్ డీన్ డాక్టర్ జగపతి రామయ్యతో కలిసి ప్రత్యేక పూజలను నిర్వహించి, వాటిని ప్రారంభించారు. వేసవి కాలం సమీపిస్తున్న క్రమంలో విద్యార్థుల సౌకర్యార్థం ఫ్రీజరు, వాటర్ కూలర్‌ను అందించడం సంతోషంగా ఉదన్నారు. సుమారు రూ.90వేలు విలువైన పరికరాలను అందించిన బ్యాంకు అధికారులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ రీజినల్ అధికారి సోమంచి శర్మ, తుమ్మలగుంట బ్రాంచ్ చీఫ్ మేనేజర్ ఆర్. అంకయ్య, బ్రాంచ్ మేనేజర్ సూర్య ప్రకాష్, డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ వైకుంఠరావు, హాస్టల్ వార్డెన్ రాంబాబు నాయక్, అసిస్టెంట్ వార్డెన్ ఈపూరి, తిరుపతి రెడ్డి పాల్గొన్నారు.




## పాఠశాలల్లో శక్తి టీం అవగాహన

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా విద్యార్థుల భద్రత, మానసిక ఆరోగ్యం సైబర్ అవగాహన పెంపొందించుటకు శక్తిటీం ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. సోమవారం దుర్గసముద్రం ప్రాంతంలోని జడ్పీహైస్కూల్ విద్యార్థులకు పరీక్షల సమయంలో ఒత్తిడి నిర్వహణపై సమగ్రంగా వివరించబడింది. పరీక్షల భయం, మార్కుల ఒత్తిడి వంటి సమస్యలను ఎలా ఎదుర్కోవాలి, జీవితంలో ఎదురయ్యే ఒడిదుడుకులను ధైర్యంగా ఎలా తట్టుకోవాలి అనే అంశాలపై విద్యార్థులకు మార్గనిర్దేశం చేస్తూ ఆత్మహత్య వంటి ఆలోచనలకు దూరంగా ఉండాలని, సమస్యలకు పరిష్కార మార్గాలు ఎన్నో ఉన్నాయని స్పష్టం చేశారు. అదేవిధంగా సైబర్ క్రైమ్, డిజిటల్ అరెస్ట్ మోసాలు, లోన్ యాప్ మోసాలు, గుర్తు తెలియని లింకులు క్లిక్‌చేయడం వల్ల కలిగే నష్టాలు, గుర్తుతెలియని వీడియో కాల్స్ లిఫ్ట్ చేయకూడదని, సోషల్ మీడియా యాప్స్ (ఇన్‌స్టాగ్రామ్, ఫేస్బుక్) అధిక వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై వివరణాత్మకంగా తెలిపారు. మత్తు పదార్థాల వినియోగం వల్ల చట్టపరమైన శిక్షలు భవిష్యత్తుపై కలిగే తీవ్ర ప్రభావాలను తెలియజేస్తూ, డ్రగ్స్ టోల్ ఫ్రీ నెంబర్ 1972, సైబర్ మోసాల నివేదికకు 1930, పోలీస్ హెల్ప్ లైన్ 112 వంటి అత్యవసర నంబర్ల గురించి అవగాహన కల్పించారు. అదేవిధంగా మల్లంగుంట ప్రాంతంలోని బెన్నీ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో విద్యార్థులకు గుడ్‌టచ్ బ్యాడ్‌టచ్ గురించి స్పష్టమైన అవగాహన కల్పించబడింది. పిల్లలు తమపై ఎవరైనా అనుచితంగా ప్రవర్తించినప్పుడు వెంటనే తల్లిదండ్రులు లేదా ఉపాధ్యాయులకు తెలియజేయాలన్నారు. చైల్డ్ అబ్యూస్, చైల్డ్ లేబర్ వంటి చట్టవిరుద్ధ చర్యలపై అవగాహన, మొబైల్ ఫోన్ల అధిక వినియోగం, మొబైల్ గేమ్స్, తెలియని లింకులు క్లిక్ చేయడం వల్ల జరిగే ప్రమాదాలపై విద్యార్థులకు చైతన్యం కల్పించడంతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు పాటించడం ద్వారా జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవచ్చని సూచించారు. జిల్లా పోలీస్ శాఖ విద్యార్థుల భద్రత భవిష్యత్ శ్రేయస్సు దృష్ట్యా ఇటువంటి అవగాహన కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తూ ఉంటుందని తెలిపారు.



# మద్యం సేవించి బస్సు నడిపిన ప్రైవేట్ ట్రావెల్స్ డ్రైవర్‌కు జైలు శిక్ష

### ప్రజల భద్రతే ప్రాధాన్యతగా కట్టుదిట్టమైన చర్యలు

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి సబ్‌డివిజన్ పోలీస్ అధికారి నరసింహమూర్తి ఆధ్వర్యంలో, మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో 22-02-2026 రాత్రి సుమారు 10.30 గంటల సమయంలో, శ్రీకాళహస్తి టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తిరుపతి-నాయుడుపేట బైపాస్ రోడ్డుపై బ్రీత్ అనలైజర్ ద్వారా వాహన తనిఖీలు చేపట్టారు. తనిఖీల సందర్భంగా తిరుపతి నుండి హైదరాబాద్‌కు వెళ్తున్న కావేరి ట్రావెల్స్‌కు చెందిన ప్రైవేట్ బస్సును ఆపి పరిశీలించగా, బస్సు డ్రైవర్ ఎం.జానయ్య అధికమోతాదులో మద్యంసేవించినట్లు నిర్ధారణ అయింది. ప్రయాణికుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టే విధంగా నిర్లక్ష్యంగా వాహనం నడిపినందుకు సంబంధిత నిందితుడిపై తగిన సెక్షన్ల కింద కేసునమోదు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు. కేసును విచారించిన రాజశ్రీ కోర్టు, నిందితుడికి 12 రోజుల సాదా జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది. ఈ తనిఖీ కార్యక్రమంలో శ్రీకాళహస్తి టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ డి.నాగార్జునరెడ్డి, ఎస్ఐ వై.రామాంజునేయులు, ఎంవీఐ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. మద్యంసేవించి వాహనాలు నడిపే వారిపై కఠినచర్యలు తప్పవని ప్రజల భద్రత కోసం ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ ఉండదని పోలీసులు హెచ్చరించారు.



## ఇంటర్ పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

**– తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు**



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తును పటిష్టంగా ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో అనధికార వ్యక్తులు పరీక్షా కేంద్రాల వద్ద గుమిగూడకుండా చర్యలు తీసుకున్నారు. ప్రతి సెంటర్ వద్ద సిఐలు, ఎస్ఐలు సిబ్బందిని నియమించి, పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. సెంటర్ల వద్ద మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకురాకుండా కట్టుదిట్టమైన తనిఖీలు నిర్వహిస్తున్నారు. అలాగే, ప్రశ్నాపత్రాల రవాణా, భద్రత పరంగా ప్రత్యేక ఎస్కార్ట్ ఏర్పాటు చేయబడింది. సెంటర్ల పరిసర ప్రాంతాలలో అనుమానాస్పద వ్యక్తులపై నిఘా పెంచి,ఎలాంటి ఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నారు. జిల్లా ఎస్పీ పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయడానికి పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో సహకారం అందిస్తుందని తెలిపారు.





## నగర పాలక సంస్థ పరిధిలో ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికకు 35వినతులు

**– కమిషనర్ ఎన్. మౌర్య**





**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు 35 వినతులు వచ్చాయని కమిషనర్ ఎన్. మౌర్య తెలిపారు. సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 20మంది కార్యా లయంకు నేరుగా వచ్చి వినతులు సమర్పించగా, 15 మంది ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలిపారు. కాగా తమ వార్డుల్లో సమస్యలు పరిష్కరించాలని డిప్యూటీ మేయర్ ఆర్.సి.మునికృష్ణ కమిషనర్ ను కోరారు. లక్ష్మీపురం కూడలి ప్రారంభించాలని, ఫుట్ ఓవర్ బ్రిడ్జి పను లు త్వరగా పూర్తి చేయాలని, 18వ వార్డులోని స్మశానం వద్ద మౌళిక సదుపాయాలు కల్పించాలని కార్పొరేటర్ ఎస్. కె బాబు ఫోన్ ద్వారా కోరారు. టీటిడి పరిపాలనా భవనం పక్కన గల రోడ్డులో స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయాలని, ఆర్ అండ్ బి అతిధి గృహం యూడీస్ వలన ఇబ్బందిగా ఉంది పరిష్కరించాలని, పద్మావతి పార్క్ వాకింగ్ ట్రాక్ బాగు చేయాలని, కృష్ణాపురం టానా వద్ద తోపుడు బండ్లు ఎక్కువ కావడంతో పార్కింగ్ ఇబ్బందిగా ఉంది పరిశీలించాలని, డివైడర్ల మధ్య చెట్లు ఏండి పోతున్నాయి నీరు పట్టాలని, సీపీయం కార్యాలయం వద్ద రోడ్లు గుంతలు పూడ్చాలని, జగజ్జీవన్ రామ్ పార్క్ వద్ద పెద్ద కాలువ బ్లాక్ అయ్యింది పరిష్కరించాలని, మహిళా వర్సిటీ రోడ్డు ను ఇరువైపులా చిరు వ్యాపారులు ఆక్రమించడంతో ఇబ్బందిగా పరిష్కరించాలని, టిడిఆర్ బాండ్లు ఇప్పించాలని, కొబ్బరికాయల వ్యాపారస్థులు ఎక్కడివక్కడే పడేస్తున్నారు చర్యలు చేపట్టాలని, రైల్వే కాలనీ పార్క్ వద్ద చెత్త కాలుస్తున్నారు చర్యలు చేపట్టాలని కోరారు. ఆయా విభాగాల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసి కుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డిసిపీ ఖాన్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, ఉద్యానవన శాఖాధికారి హరికృష్ణ, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, వెటర్నరీ ఆఫీసర్ గుణశేఖర్, డి.ఈ.లు, ఏసీపీ లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

## జిల్లాలో ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు

**–తొలిరోజు పరీక్షలకు 30,217 మంది హాజరు**

**–798 మంది గైర్హాజరు : ఆర్ఐఓ తిరుపతి**

**ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పబ్లిక్ పరీక్షలు సోమవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 30,217 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఇంటర్ పరీక్షలను పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా పరీక్ష కేంద్రాలలో విద్యార్థులకు అవసరమైన తాగునీటి వసతి, పోలీసులు బందోబస్తు, మెడికల్ క్యాంపు, సీసీ కెమెరాలతో పరిరక్షణ తో పాటు విద్యార్థులకు రవాణా బస్సు సౌకర్యాన్ని కృంచారు. జిల్లా వ్యాప్తంగా 84 జనరల్, 14 ఒకేషనల్ కేంద్రాలలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు లాంగ్వేజ్ పేపర్ పరీక్ష 1 జరిగిం. ఈ పరీక్షకు జనరల్ విద్యార్థులు 28,993 మం, ఒకేషనల్ విభాగంలో 1224 మంది మొత్తం 33,164 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా జనరల్ విభాగంలో 693 మం, ఒకేషనల్ విభాగంలో 104 మం మొత్తం 798 మంది విద్యార్థులు తొలిరోజు పరీక్షకు గైరహాజరయ్యారు. ఆర్ఐఓ జి.రాజశేఖర్ రెడ్డి పర్యవేక్షణలో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలుగా ఏర్పాటు చేసి పరీక్ష కేంద్రాలను తనిఖీలు చేపట్టి పకడ్బందీగా పరీక్షలు నిర్వహణకు తోడ్పడ్డారు. ఉదయం పరీక్ష కేంద్రం వద్ద అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీస్ స్టేషన్లో భద్రపరిచిన ప్రశ్నాపత్రాలను ఆయా స్టేషన్ పరిధిలోని పరీక్ష కేంద్రాలకు కస్టోడియన్ సమీక్షంలో పరీక్ష కేంద్రాలకు తరంచారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఆర్ఐఓ కార్యాలయంలో టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రం వద్ద విద్యార్థులకు ఇబ్బంది కలిగిన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించాలని ఆయన కోరారు. పరుగులు తీసిన విద్యార్థులు...సోమవారం ఉదయం జిల్లావ్యాప్తంగా ఇంటర్ మొదటి సంవత్సర పరీక్షలు జరిగాయి. తిరుపతి నగరంలోని కళాశాలకు విద్యార్థులను ఎనిమిదిన్నర గంటలకు పరీక్ష కేంద్రాలలోకి అధికారులు అనుమతించారు. చాలామంది విద్యార్థులు తమ సెంటర్లు వెతుక్కుంటూ రావడంతో క్దొగా ఆలస్యమైం. దీంతో పరుగులు పెడుతూ పరీక్షా కేంద్రాల్లోకి చేరుకున్నారు. 9 గంటల తర్వాత పరీక్ష కేంద్రాలకు ఎట్టి పరిస్థితుల్లో అధికారులు సూచించారు. సెంటర్ ఒకచోట ఉంటే వేరొక చోటకు వెళ్లడంతో ఏం చేయాలో విద్యార్థికి అర్థం కాక టిటిడి సెక్యూరిటీ సిబ్బంది సాయం కోరాడు. సమయస్ఫూర్తితో ఆ విద్యార్థిని బైక్ పై తీసుకొని సెంటర్ వద్దకు విద్యార్థిని చేర్చి మానవత్వం చాటుకున్నాడు. సమయం మించిపోయే లోపు పరీక్ష కేంద్రాలను చేరుకోవడంతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఊపిరి పిలుచుకున్నారు.







## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 83 పిర్యాదులు

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** తిరుపతి జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "మీకోసం– ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు నిర్వహించారు. ప్రజలకు కచ్చితమైన న్యాయం అందించాలనే ఉద్దేశంతో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను నేరుగా స్వీకరించి పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటున్నారు.జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల వివిధ రకాల ఫిర్యాదులను ఎస్పీ వ్యక్తిగతంగా విని, వాటిపై సంబంధిత పోలీసు అధికారులకు తక్షణమే చట్టపరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఫిర్యాదుల పరిష్కారంలో ఎలాంటి ఆలస్యం జరగకూడదని స్పష్టంగా సూచిస్తూ, దివ్యాంగులు, వృద్ధులు మహిళలకు సంబంధించిన సమస్యలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను దిశానిర్దేశం చేశారు. సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో మొత్తం 83 ఫిర్యాదులు స్వీకరించడం జరిగింది . అందిన ప్రతి ఫిర్యాదును సమగ్రంగా పరిశీలించి, పరిష్కారం నిమిత్తం సంబంధిత పోలీస్ అధికారులకు అప్పగించడం జరిగింది.ప్రతి ఫిర్యాదుపై పర్యవేక్షణ కొనసాగిస్తూ బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు రవి మనోహర చారి (శాంతిభద్రతలు), శ్రీనివాసులు, సంబంధిత సీఐలు ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.



## కోటలో నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డికి నివాళులు

**కోట, మేజర్ న్యూస్:** కోటలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి దివంగత నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి 33 వ వర్ధంతి సందర్భంగా సోమవారం శ్రీనివాసులు రెడ్డి విగ్రహం వద్ద ఆర్య వైశ్య సంఘం గౌరవ సలహాదారుడు భోగవరపు విజయభాస్కర్, కమిటీ గౌరవ అధ్యక్షులు గునుపూడి నందా, సొల్లేటి భాస్కర్,కమిటీ అధ్యక్షులు విశ్వనాథం నాగరాజు, ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా కోటలోని షిరిడి సాయిబాబా అక్షయ ఫౌండేషన్ అధ్యక్షులు అల్లం రమణయ్య, సభ్యులు విశ్రాంతి ఉపాధ్యాయులు ఆవుల సుబ్బయ్యలు శ్రీనివాసులురెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గౌరవ సలహాదారు భోగవరపు విజయ్ భాస్కర్ మాట్లాడుతూ ఈ ప్రాంతానికి నెల్లూరు జిల్లాకు నల్లపరెడ్డి చేసిన అభివృద్ధి పనులు . ఈ ప్రాంతంలో ఎన్నో గ్రామాల్లో పాఠశాలలు ఏర్పాటు, రహదారులు, వంతెనల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు.



## ఉద్యోగ అవకాశాలు సృష్టించే స్థాయిలో శిక్షణ ఇవ్వాలి : జేఈఓ

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** పద్మావతి మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు సృష్టించే స్థాయిలో న్యాయ్యమైన శిక్షణ అందించాలని విద్య వైద్యం టీటీడీ జేఈవో డాక్టర్ ఏ శరత్ అధ్యాపకులకు సూచించారు. ఈ మేరకు పాలిటెక్నిక్ కళాశాలను ఆయన సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. జేఈవో మాట్లాడుతూ విద్యార్థినుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కెరీర్ గైడెన్స్, నాణ్యమైన ఫలితాలు, ఉపాధి అవకాశాల సాధన వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. పాలిటెక్నిక్ కళాశాల కావడంతో సాంకేతిక నైపుణ్యాభివృద్ధి (టెక్నికల్ స్కిల్స్) పై మరింత శ్రద్ధ అవసరమని తెలిపారు. తరచూ కెరీర్ గైడెన్స్ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థినుల్లో ప్రేరణ, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని చెప్పారు. విద్యార్థినుల భవిష్యత్తు ఉన్నతంగా ఉండాలంటే అధ్యాపకులు సమిష్టిగా కృషి చేయాలని, నాణ్యమైన ఫలితాలు సాధించేందుకు కట్టుబడి పనిచేయాలని సూచించారు. ఉత్తీర్ణత శాతం తగ్గితే సంబంధిత అధ్యాపకులే బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ముందుగా జేఈవో కంప్యూటర్ ల్యాబ్, లైబ్రరీ, ప్రాక్టికల్ ల్యాబ్‌లు, తరగతి గదులను పరిశీలించి విద్యార్థినులతో ముచ్చటించారు. మైండ్ అటెన్షన్‌తో చదువుకుంటేనే ఉన్నత స్థాయి కెరీర్ సాధ్యమవుతుందని వారికి సూచించారు. టిటిడి నుంచి పూర్తి సహకారం అందుతోందని, అందుకు తగిన విధంగా ప్రతిభను కనబరచాలని విద్యార్థినులను కోరారు. అనంతరం అధ్యాపకులతో సమావేశం నిర్వహించి కళాశాలలో ఉన్న లోటుపాట్లను తమ దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ డా. ఎం. పద్మావతమ్మ, అదనపు హెల్త్ ఆఫీసర్ డా. సునీల్, ఈఈ ప్రసాద్, డీఈ సరస్వతి, అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.





# జిల్లా వ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాల నిర్వహణ

## – జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో విస్తృతంగా "విజిబుల్ పోలీసింగ్" కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించడంతో పాటు నేరాలను నిరోధించేందుకు ఈ ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. డిఎస్పీ ల పర్యవేక్షణలో సీఐలు, ఎస్ఐలు పోలీసు సిబ్బంది తమ తమ పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్య కూడళ్లలో, రద్దీ ప్రదేశాల్లో, విద్యాసంస్థల సమీపంలో, గ్రామాలు పట్టణ ప్రాంతాలలో పాదయాత్రలు, వాహన తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పద వ్యక్తులు వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించి భద్రతా చర్యలు కట్టుదిట్టం చేశారు. అదేవిధంగా ప్రజలు యువతలో అవగాహన పెంపొందించే




ఉద్దేశ్యంతో సైబర్ మోసాలు, ఆన్‌లైన్ మోసాలు, డిజిటల్ అరెస్ట్ మోసాలు, లోన్ యాప్ మోసాలు వంటి వివిధ రకాల మోసాలపై అవగాహన కల్పించారు. అనుమానాస్పద కాల్స్, లింకులు, మెసేజ్‌లకు స్పందించకూడదని, వ్యక్తిగత బ్యాంక్ వివరాలు ఎవరికీ తెలియజేయకూడదని సూచించారు. ట్రాఫిక్ నియమాలపై కూడా ప్రత్యేకంగా దృష్టి సారించి, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, సీట్ బెల్ట్ వినియోగం, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించాలని ప్రజలకు వివరించారు. హెల్మెట్ ధరించడం వ్యక్తిగత భద్రత కోసం అత్యవసరమని, ఇది చట్టపరమైన నిబంధన మాత్రమే కాకుండా ప్రాణరక్షణ చర్య అని తెలియజేశారు. జిల్లా పోలీస్ శాఖ ప్రజల సహకారంతో నేరరహిత సమాజ నిర్మాణం కోసం కట్టుబడి ఉన్నదని, ఎటువంటి అనుమానాస్పద చర్యలు గమనించిన వెంటనే డయల్ 112 కు సమాచారం అందించాలని సూచించారు.

# సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండండి : టిటిడి పాలకమండలి సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** దేశంలో సైబర్, ఆర్థిక నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని..... ఉచ్చులో పడకండని టిటిడి పాలకమండల సభ్యులు జి భాను ప్రకాష్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో మన్ కీ బాత్ 131వ ఎపిసోడ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పెన్షన్, సబ్సిడీ, బీమా, యూపీఐ బ్యాంక్ ఖాతాతో అనుసంధానమై ఉన్నాయి, బ్యాంకులు మన బ్యాంకు ఖాతాలు సురక్షితంగా ఉండడం కోసం ఎప్పటికప్పుడు రీ ఈ కేవైసీ నిర్వహిస్తూ ఉంటాయన్నారు. సైబర్ నేరగాళ్లు నకిలీ ఫోన్ కాల్, ఎస్ఎంఎస్, నకిలీ లింకులు పంపిస్తూ మోసాలకు పాల్పడుతుంటారు.... అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. దేశ అభివృద్ధికి యువతీ యువకులు సేవలందించాలని కోరారు. మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ ద్వారా మన ప్రాచీన గ్రంథాలు, పురాతన జ్ఞానాన్ని, వ్రాత పత్రాలను ఎలా సంరక్షించుకోవాలి, నేటి తరానికి అనుగుణంగా ఎలా మార్పు చేస్తున్నాయో అనే విషయాల పట్ల చేసిన ప్రసంగం విద్యార్థులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హరికృష్ణ , కాలేజ్ ప్రిన్సిపాల్ రాజు, కళాశాల విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని ఆలకించారు.




# పి-4 బంగారు కుటుంబం పథకం కింద ఆటో పంపిణీ

## – కలెక్టర్ డా ఎస్. వెంకటేశ్వర్



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పి-4 లో భాగంగా బంగారు కుటుంబం పథకం కింద, స్వయం ఉపాధి అవకాశాలను ప్రోత్సహించే దిశగా తిరుచ్చానూరు ప్రాంతానికి చెందిన మంగమ్మ కుమారుడు శరవణకు, థింక్ గ్యాస్ సంస్థ ఆధ్వర్యంలో స్పాన్సర్ చేసిన సిఎన్‌జీ ఆటోను సోమవారం జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పి-4 బంగారు కుటుంబం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు స్థిరమైన ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. థింక్ గ్యాస్ వంటి కార్పొరేట్ సంస్థలు సామాజిక బాధ్యతగా ముందుకు వచ్చి సహకరించడం అభినందనీయమని చెప్పారు. సిఎన్‌జీ వాహనాల వినియోగం వల్ల పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు లభించడంతో పాటు, ఇంధన వ్యయం తగ్గి లబ్ధిదారులకు ఆర్థిక లాభం చేకూరుతుందని కలెక్టర్ వివరించారు. ఈ అవకాశాన్ని శరవణ కుటుంబ సభ్యులు సద్వినియోగం చేసుకుని తన కుటుంబ ఆర్థిక స్థితిని మెరుగుపరుచుకోవాలని తెలిపారు. శరవణ మాట్లాడుతూ, పి-4 బంగారు కుటుంబం పథకం ద్వారా తనకు స్వయం ఉపాధి కల్పించిన రాష్ట్ర ప్రభుత్వానికి, జిల్లా కలెక్టర్ , థింక్ గ్యాస్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారి మురళీమోహన్, థింక్ గ్యాస్ ప్రతినిధులు ప్రసాద్, చాణక్య సంబంధిత అధికారులు, శరవణ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదం అంచున విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

## – చెరివి విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యానికి ఇది నిదర్శనం

**సత్యవేడు, మేజర్ న్యూస్:** దిమ్మెతో పాటు విద్యుత్ స్తంభంపై వాలిపో యిన ట్రాన్స్ఫార్మర్ దృశ్యం పైచిత్రంలో కనిపిస్తోంది. పైగా ఈ ట్రాన్స్ఫార్మర్ దుస్థితి బట్టి చూస్తే ఎప్పుడు పేలిపోతుందో అనుమానం కలగక మానదు. ఇంతకీ ఈ చిత్ర దృశ్యం



సత్యవేడు మండలం పివిపురం గ్రామంలో చూడొచ్చు. వివరాల్లోకి వెళితే పివిపురం గ్రామంలో పంట పొలాలకు విద్యుత్ సరఫరా చేయడానికి గతంలో దిమ్మ నిర్మించి 25 కె.వి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేసి కొంతమంది రైతులకు సంబంధించిన వ్యవసాయ విద్యుత్తు మోటార్లకు కనెక్షన్ ఇచ్చారు. అయితే అప్పట్లోనే దిమ్మె నిర్మాణంలో నాణ్యతలో పించడంతో పాటు విద్యుత్ కనెక్షన్ ఇవ్వడంలోనూ అస్తవ్యస్తంగా పనులు చేయడంతో ప్రస్తుతం పడిపోయే స్థితిలో ఉంది. దీంతో పాటు ఈ ట్రాన్స్ఫార్మర్కు ఎటువంటి ఆన్ ఆఫ్ స్విచ్ కూడా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నట్టు రైతులు పలువురు వాపోతున్నారు. వ్యవసాయ విద్యుత్ మోటార్లకు సంబంధించి ఏదైనా అంతరాయాలు ఏర్పడితే ట్రాన్స్ఫార్మర్ను ఆఫ్ చేసుకోవాలన్న రైతులకు వీలు కావడం లేదు. ఈ మేరకు కరంటోళ్ల జన బాట కార్యక్రమం అమలవుతున్న విద్యుత్ సిబ్బందికి ఇవేమీ కనిపించడం లేదన్న విమర్శలు వినిపిస్తోంది. ఇప్పటికైనా సంబంధిత విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసులురాజు దీనిపై స్పందించి పడిపోయే స్థితిలో ప్రమాదకరంగా మారిన విద్యుత్ ట్రాన్స్ఫార్మను తొలగించి వాలిపోయిన దిమ్మెను యధావిధిగా సరి చేయడానికి తగు చర్యలు తీసుకోవడంతోపాటు అస్తవ్యస్తంగా లేకుండా విద్యుత్ తీగలను సరిచేయాలని రైతులు కోరుతున్నారు.

# ముక్కంటి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతం

(మొదటి పేజీ తరువాయి....)

నిర్వహించగలిగామని తెలిపారు. ముఖ్యంగా మహాశివరాత్రి పర్వదినాన ఒక్కరోజే సుమారు 1.30 లక్షల మంది భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారని, ఇంత భారీ సంఖ్యలో జనసమూహం వచ్చినప్పటికీ ఎలాంటి అవాంతరాలు కలగకుండా ఏర్పాట్లు చేశామని వివరించారు. పకడ్బందీ ప్రణాళికతో కేవలం 40 నిమిషాల్లోనే భక్తులకు దర్శనం కలిగేలా చర్యలు తీసుకున్నామన్నారు. క్యూలైన్లలో ఉన్న భక్తులకు నిరంతరం తాగునీరు, పాలు, బిస్కెట్లు అందజేశామని తెలిపారు.

**ప్రొటోకాల్ కంటే భక్తుడే ముఖ్యం:** సామాన్య భక్తులకు పెద్దపీట వేయడం వల్లే వీఐపీలకు దర్శనం కొంత ఆలస్యమైందని, భక్తుల సౌకర్యార్థం 'శివం టు శివం' రోడ్డు పనులను వేగంగా పూర్తి చేశామన్నారు. గిరిప్రదక్షిణ మార్గంలో భక్తుల ఇబ్బంది దృష్ట్యా వాహనాల రాకపోకలను పూర్తిగా నిలిపి వేసి, భవిష్యత్తులోనూ ఇదే ఆనవాయితీని కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

**అంకితభావంతో పనిచేసిన యంత్రాంగం:** బ్రహ్మోత్సవాలు విజయానికి రాత్రింబవళ్లు శ్రమించిన పోలీస్ శాఖ, రెవెన్యూ, మున్సిపల్ అధికారులకు, ఆలయ ఉద్యోగులకు ఈవో ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ధర్మకర్తల మండలి సభ్యులకు లాటరీ పద్ధతిలో విధులు కేటాయించడం వల్ల పారదర్శకంగా సేవలు అందాయని కొనియాడారు. రథోత్సవం, తెప్పోత్సవం వంటి భారీ వాహన సేవలు, సాంస్కృతిక కార్యక్రమాలు



భక్తులను అలరించాయని హర్షం వ్యక్తం చేశారు. దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలు విజయవంతం కృషి చేసిన ప్రతి శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇదేవిధంగా రాబోయే శివరాత్రి కూడా విజయవంతం చేయాలని కోరారు.

**ఘనంగా సన్మానం :** బ్రహ్మోత్సవాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లిన మీడియా ప్రతినిధులను, వివిధ శాఖల అధికారులను ఈవో బాపిరెడ్డి ముక్కంటి శేషవస్త్రం, స్వామి-అమ్మవార్ల జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. రెండోసారి బ్రహ్మోత్సవాలు నిర్వహించే భాగ్యం కలగడం తన పూర్వజన్మ సుకృతమని ఆయన భావోద్వేగంతో పలికారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి అధ్యక్షులు కొట్టే సాయిప్రసాద్, ఆర్డీవో భానుప్రకాశ్ రెడ్డి, డీఎస్పీ నరసింహమూర్తి, పురపాలక కమిషనర్ భవానీ ప్రసాద్, తహసీల్దార్ అనిల్, సీఐలు ప్రకాశ్ కుమార్, నాగార్జునరెడ్డి, తిమ్మయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.





## నేడు జిల్లాస్థాయి సైక్లింగ్ ఎంపిక పోటీలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్, చైర్మన్ అనుమతులతో సైక్లింగ్ ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి శశిధర్ ఒక ప్రకటనలో తెలిపారు. శాప్ లీగ్ లో భాగంగా జూనియర్ అండర్ 18 మంగళవారం ఉదయం 9 గంటలకు శ్రీశ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్లో నిర్వహిస్తారు. ఈ క్రీడా పోటీలకు హాజరయ్యే విద్యార్థిని విద్యార్థులు తిరుపతి జిల్లాకు చెందిన వారిగా ఉండాలి. పోటీలకు హాజరయ్యే అభ్యర్థులు తమ పేర్లు శాప్ వెబ్ సైట్ నందు నమోదు చేసుకోవాలి. ఆసక్తిగల విద్యార్థులు సైక్లింగ్ క్రీడా పోటీలలో పాల్గొనవచ్చు. జిల్లాస్థాయిలో గెలుపొందిన క్రీడాకారులను రాష్ట్రస్థాయి క్రీడా పోటీలను ఎన్టీఆర్ జిల్లా తరఫున నిర్వహిస్తారు. ఆసక్తి గల క్రీడాకారులు క్రీడా యాప్లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని, పూర్తి వివరాలకు 9059 606346, 9966882029, 9177234298 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

## రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ కరాటే చంద్రకు సన్మానం



**తిరుపతి, మేజర్ న్యూస్ :** నూజివీడు లో జరిగిన రజక ఆత్మీయ సమావేశంలో రాష్ట్ర రజక కార్పొరేషన్ చైర్మన్ కరాటే చంద్ర ను రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థ సారథి , మాజీ ఎమ్మెల్సీ దువ్వాడ రామారావు సమక్షంలో శాలువతో ఘనంగా సత్కరించి మెమొంటో ను అందజేశారు. నూజివీడులో రాష్ట్రస్థాయి రజక ఆత్మీయ సమావేశం రెండు రోజులపాటు జరిగింది. ఆ సమావేశంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో రజకులంతా ఐక్యంగా ముందుకు వెళ్లాలని రజక సంఘం నేతలు సూచించారు. రజకులను గుర్తించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీయేనని చెప్పారు. రాష్ట్ర రజక అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్లు కరాటే చంద్ర, మధుబాబు లు రజకుల అభివృద్ధి కోసం తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నారని రజక సంఘం వక్తలు కొనియాడారు.

## రిపీడ్ ఆధారిత ఔషధాల వినియోగంపై అవగాహన కలిగి ఉండాలి

**: ప్రొఫెసర్ జె బాబు**



**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** రామాపురం రిపీడ్ ఆధారిత ఔషధాల వినియోగంపై విద్యార్థులకు అవగాహన కలిగి ఉండాలని అమెరికా లోని అపర్ణ విశ్వవిద్యాలయం చెందిన ప్రొఫెసర్ జె బాబుర్రా మాపురమన్నారు సోమవారం వెంకటరామా పురం సమీపంలోని సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో వినూత్న ఔషధ పంపిణీ కోసం రిపీట్ ఆధారిత సూత్రాలు అనే అంశంపై అంతర్జాతీయ సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఔషధాల రూపకల్పన లో ఆధునిక సాంకేతికత వినియోగంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు విద్యార్థులు నూతన ఔషధాల తయారీపై ప్రత్యేక ప్రయోగాలు చేయాలని సూచించారు ఔషధాలు తయారీ వినియోగం వంటీ అంశాలపై కళాశాలలో ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ డైరెక్టర్ లక్ష్మయ్య వైస్ ప్రిన్సిపల్ ప్రసన్నరాజు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## ఆచార్య మూర్తికి ఎస్వీయూ అధికారులు సంతాపం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎస్వియూలోని బయోకెమిస్ట్రీ విభాగంలో 30 సంవత్సరాలకు సేవలందించిన ఆచార్య శిష్లా దుర్గా శ్రీనివాస మూర్తి అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. ఆయన మరణ వార్త తెలుసుకొని ఎస్వియూ విసి ఆచార్య టాటా నర్సింగరావు, రెక్టార్ ఆచార్య అప్పారావు, రిజిస్టర్ ఆచార్య భూపతి నాయుడు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఎస్వియుకు ఆయన అందించిన సేవలను గుర్తుచేసుకొని వారి కుటుంబానికి తమ సానుభూతిని ప్రకటించారు.

## రెవెన్యూ క్లినిక్లో సమస్యల పరిష్కారంలో విఫలం

**- బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి**



**వాకాడు, మేజర్న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వివిధ ఎన్నో సమస్యలు వచ్చినటువంటి రెవెన్యూ క్లినిక్ ద్వారా పరిష్కరించడంలో అధికార యంత్రాం గం విఫలమయ్యారని జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు పాపా రెడ్డి పురుషోత్తంరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మండల తహసిల్దార్ కార్యాలయం లోని తాసి ల్దార్ సయ్యద్ ఇక్బాల్ను జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక కోటేశ్వరావు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేసి, రెవిన్యూ క్లినిక్ లో పరిష్కారం అవుతాయని అర్జీలు సమర్పిస్తే నేటి వరకు పరిష్కారం కాకపోవడంపై తహ సిల్దార్ను అడిగారు. కూటమి ప్రభుత్వములో కూడా బిజెపి, టిడిపి, జనసేన నాయకులు ఇచ్చి న అర్జీలపై ఇప్పటివరకు పరిష్కారం కాకపోవడం ఏమిటని తహసిల్దారును పురుషోత్తం రెడ్డి ప్రశ్నించారు. పురుషోత్తంరెడ్డి, పనబాక కోటేశ్వరావు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కలెక్టర్ కూడా ఇప్పటివరకు ప్రజా దర్బార్ కానీ, రెవెన్యూ క్లినిక్లో గాని వచ్చినటువంటి అర్జీ లపై పరిష్కారంలో చూపకపోవడం, జిల్లా కలెక్టర్ పై ఇప్పటివరకు ఎందుకు స్పందించలేదని ఈ విషయమై స్థానిక ఎమ్మెల్యే, బిజెపి అధిష్టానంకు చర్చించడం జరుగుతుందన్నారు, ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి రెవెన్యూ క్లినిక్లో వచ్చిన అర్జీలపై వెంటనే స్పందించి తహసిల్దార్ ద్వారా పరిష్కారం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ఎగ్జిక్యూటివ్ మెంబర్ వల్లి ప్రసాద్ తదితరులు బిజెపి నాయకులు ఉన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారం వేగవంతం

**-ఎస్పిడిసిఎల్ సిఎండి శివశంకర్ లోతేటి**



**తిరుపతి సిటీ, మేజర్న్యూస్:** విద్యుత్ వినియోగదారుల సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నామని ఏపీఎస్పీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి తెలిపారు. విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం సోమవారం నిర్వహించిన డయల్ యువర్ ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి కార్యక్రమానికి 59 వినతులు అందినట్లు తెలిపారు. తిరుపతిలోని ఏపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ఈ కార్యక్రమం ద్వారా తిరుపతి, చిత్తూరు,నెల్లూరు,కడప, అన్నమయ్య, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల వినియోగదారులు విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా నమోదయ్యే సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత నోడల్ ఆఫీసర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమం ద్వారానే కాకుండా వినియోగదారులు విద్యుత్ శాఖ టోల్ ఫ్రీ నంబర్లు: 1912 లేదా 1800 425 155333కు కాల్ చేయడం లేదా వాట్సాప్ నంబరు: 91333 31912కు చాట్ చేయడం ద్వారా విద్యుత్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ ఉ ఐటి) పి.అయూబ్ ఖాన్, డైరెక్టర్ (టెక్నికల్ అండ్ హెచ్ఆర్డి) కె.గురవయ్య,డైరెక్టర్/ఫైనాన్స్ (ఎఫ్ఏసి) కె. రామమోహన్ రావు,చీఫ్ జనరల్ మేనేజర్లు జె.రమణా దేవి,ఆర్. పద్మ,కె.ఆదిశేషయ్య,ఎం. ఉమాపతి,యం.మురళీ కుమార్, యం.కృష్ణా రెడ్డి,సిహెచ్ రామచంద్ర రావు,కె.సంపత్ కుమార్,జనరల్ మేనేజర్లు చక్రపాణి,సురేంద్రరావు, భాస్కర్ రెడ్డి,శ్రీనివాసులు,లత తదితరులు పాల్గొన్నారు.

## అమాసరెడ్డి కండ్రిగ సమీపంలో రేషన్ బియ్యం పట్టివేత



**సత్యవేడు, మేజర్ న్యూస్:** మండలంలోని కొత్తమారికుప్పం పంచాయతీ అమాస రెడ్డి కండ్రిగ సమీపం దేవాలయం వద్ద అక్రమంగా తరలించడానికి సిద్ధంగా ఉంచిన రేషన్ బియ్యం బస్తాలను స్థానిక పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.రేషన్ బియ్యం అక్రమంగా దాచి ఉంచినట్టు ఎస్సై సాయినాథ్ చౌదరికి సమాచారం అందింది.దీంతో ఎస్ఐ సూచన మేరకు సత్యవేడు అడిషనల్ ఎస్ఐ లావణ్య ఆధ్వర్యంలో పోలీసు బృందం అమావాస్ రెడ్డి కండ్రిగ దేవాలయం వద్దకు చేరుకొని తనిఖీలు నిర్వహించగా దాచి ఉంచిన రేషన్ బియ్యం బట్టబయలయ్యాయి.ఇందుకు సంబంధించి నాయుడుపేటకు చెందిన మహిళ కల్పన ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యం1500 కిలోలు ఉంటుందని ఈ సందర్భంగా ఎస్ఐ లావణ్య పేర్కొన్నారు.నిందితురాలు కల్పనాతో పాటు రేషన్ బియ్యం బస్తాలను పోలీస్ స్టేషన్ కు తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామన్నారు.కాగా పోలీసులు స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యం తమిళనాడు ఊతుకోట భాష వ్యక్తి దని విచారణలో తేలింది అన్నారు.సీజ్ చేసినా రేషన్ బియ్యం బస్తాలను తదుపరి చర్యల కోసం స్థానిక తహసిల్దార్ కు అప్పగించామన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టినట్లు వెదురుకుప్పం తహసిల్దారు కే బాబు అన్నారు. సోమవారం వెదురుకుప్పం తహసిల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. వినతులను స్వీకరించారు. సమస్యలపై సంబంధిత అధికారులను అప్రమత్తం చేశారు. కార్యక్రమంలో డిటి పయని, వీఆర్వోలు పాల్గొన్నారు.



## శాంతిభద్రతల కోసమే కార్డన్ సెర్చ్

**- నాయుడుపేట డీఎస్పీ చెంచు బాబు**



**నాయుడుపేట,మేజర్ న్యూస్:** ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని నాయుడుపేట డీఎస్పీ చెంచు బాబు పేర్కొన్నారు. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడుఆదేశాల మేరకు ఆదివారం నాయుడుపేట మండలం లోని మేనకూరు పారిశ్రామిక ప్రాంతం లోని ఎన్టీఆర్ నగర్లో నాయుడుపేట డీఎస్పీ చెంచు బాబు ఆధ్వర్యంలో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ ప్రాంతంలో నివసిస్తున్న వలస కూలీల నివాసాల్లో సోదాలు నిర్వహించి, వారి వివరాలను సేకరించారు. ప్రతి ఒక్కరి గుర్తింపు పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే సమాచారం అందించాలని స్థానికులకు సూచించారు నాయుడుపేట డీఎస్పీ చెంచు బాబు.ఈ సందర్భంగా నాయుడుపేట డీఎస్పీ చెంచు బాబు మాట్లాడుతూ వలస కార్మికులను ఉద్దేశించి చట్టం, శాంతి భద్రతల పరిరక్షణలో సహకరించాలని సూచించారు. మద్యం సేవనం, గంజాయి వినియోగం వంటి చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడకూడదని హెచ్చరించారు. మహిళలు మరియు పిల్లల పట్ల గౌరవప్రదమైన ప్రవర్తన కొనసాగించాలని, సమాజంలో మద్యం, గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగానికి దూరంగా ఉండాలని, చట్టవ్యతిరేక పనులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.మహిళలు, పిల్లల పట్ల సభ్యతతో ప్రవర్తించాలని, సమాజంలో సౌహార్ద వాతావరణాన్ని దెబ్బతీసే చర్యలను సహించబోమని స్పష్టం చేశారు.శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం అవసరమని, చట్టానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఆయన వెంట నాయుడుపేట అర్బన్ సీఐ వెంకటేశ్వర్లు, పెళ్లకూరు ఎస్సై దారం ఆదిలక్ష్మి , ఏఎస్ఐ పోలీస్ సిబ్బంది ,తదితరులు ఉన్నారు.

## అంగన్ వాడి సేవలను గుర్తించి కనీస వేతనాలు చెల్లించాలి



**సూళ్లూరుపేట, మేజర్ న్యూస్:** పట్టణ ప్రాంతంలో ఉన్న ఐసిడి యస్, ప్రాంగాణం దగ్గర సూళ్లూరుపేట ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్ వాడి సేవలను గుర్తించి సరైన వేతనాలను పెంచాలని సోమవారం నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా అంగన్ వాడి వర్కర్స్ అండ్ హిల్పెర్స్ యూనియన్ నాయకురాలు మేకల హైమావతీ మాట్లాడుతూ పెరుగుతున్న నిత్యావసరాల ధరలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మా అంగన్ వాడి సేవలను గుర్తించి అంగన్వాడీ కార్యకర్తలకు నెలకు 26 వేలు కనీస వేతనం , రిటైర్డ్ అనంతరం నెలకు 10 వేలు పెన్షన్ సదపాయం కల్పించాలి. అదే విధంగా సుప్రింకోర్టు ఆదేశాల మేరకు గ్రా ద్యూట్ అమలు చేయాలని కోరారు. అంతే కాకుండా నాలుగు కార్మిక కోడ్ ల నియమాలను రద్దు చేయాలి , అంగన్ వాడి వర్కర్లు హెల్పర్లు మినీల ను కూడ కార్మికులగా గుర్తించి వారికి కూడ యూనియన్ హక్కులను కల్పించాలి. 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఐసిడియస్ ను సరైన మౌలిక సదుపాయాలు మంచి నాణ్యత మైన ఆహారం ' సరైన ఫ్రీ స్కూల్ విద్యతో సంస్థాగతికరించాలి. ఇసి సి ఇ హక్కు కోసం చట్టం వేయాలి. అంగన్ వాడి వర్కర్లను గ్రేడ్ 3 హెల్పర్లను గ్రేడ్ 4 ఉద్యోగస్తులు గా గుర్తించాలని అదే విధంగా 45 , 46 , వ ఐయల్సి సిఫార్సుల ప్రకారం స్కీమ్ వర్కర్లకు సామాజిక భద్రతను అమలు చేయాలని కోరారు. ఐ సి డియస్ ను ప్రవేటు పరం చేయరాదని కోరారు. యఫ్, ఆర్, పేరుతో వేదించకూడదని తెలయ జేశారు. ప్రభుత్వాలు మారుతున్న మాకు మాత్రం సరైన న్యాయం జరగలేదన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో అంగన్ వాడి యూనియన్ ' హెల్ప్ ర్లు పాల్గొన్నారు.

# 26న సివిల్ సర్వీసెస్ పై అవగాహన సదస్సు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎస్వీ వెటర్నరీ సైన్స్ కళాశాల ఆడిటోరియం వేదికగా ఈనెల 26వ తేదీ సివిల్ సర్వీసెస్ లో నైపుణ్యాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జగపతి రామయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా ఏపీ స్టేట్ వెటర్నరీ కౌన్సిల్ చైర్మన్, సివిల్ సర్వీసెస్ కోచింగ్ రంగంలో జాతీయ గుర్తింపు పొందిన మెంటర్ డాక్టర్ లక్ష్మయ్య, ఐఏఎస్ స్టడీ సర్కిల్ చైర్మన్ డాక్టర్ పివి లక్ష్మయ్య పాల్గొని సివిల్ సర్వీసెస్ అవకాశాల గురించి అవగాహన కల్పిస్తారు. అలాగే దేశవ్యాప్తంగా అనేకమంది ఆశావహులకు ఐఏఎస్, ఐపీఎస్, గ్రూప్ 1 ఇతర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో ప్రతిష్టాత్మక సేవలందించిన అనుభవములైన బృందం వారితో పాటు పాల్గొని యూపీఎస్సీ తయారీ వ్యూహం, ప్రణాళికపై మార్గదర్శకత్వం అందిస్తారు. విద్యార్థులను ప్రజా సేవ, నాయకత్వ పాత్రల వైపు ప్రేరేపించడం, సిలబస్, పరీక్షా విధానం, తయారీ వనరులకు సంబంధించిన సందేహాలను నివృత్తి చేస్తారు. ఈ సదస్సులో పశువైద్య విద్యార్థులుతో పాటు సివిల్ సర్వీసెస్ ద్వారా దేశానికి సేవ చేయాలనుకునే రాయలసీమ చుట్టుపక్కల ఇతర కళాశాలల విద్యార్థులకు దీని ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆసక్తిగల విద్యార్థులు హాజరై విలువైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# ఏపీ స్టూడెంట్ జేఏసి రాష్ట్ర కమిటీకి అభినందన



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో నిరంతరం నిరంతర కృషి చేస్తున్న ఏపీ స్టూడెంట్ జేఏసీ రాష్ట్ర కమిటీని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అభినందించారు. అమరావతిలోని అసెంబ్లీ సచివాలయంలో మంత్రి వాసంశెట్టి సుభాష్‌ను ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్స్ జెఏసి రాష్ట్ర అధ్యక్షులు హేమాద్రి యాదవ్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించి శ్రీవారి ప్రసాదాల అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా జెఏసి చేస్తున్న విద్యార్థి సంక్షేమ కార్యక్రమాలును మంత్రికి వివరించారు. ఇటీవల తిరుపతిలో ప్రతిభ అవార్డ్స్ కార్యక్రమాన్ని నిర్వహించిన జేఏసీ నేతలను మంత్రి అభినందించి ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల కోసం మరిన్ని చేపట్టాలని సూచించారు. తిరుపతి జిల్లా అధ్యక్షులు గార్లపాటి శ్రీధర్, ఎస్వియు అధ్యక్షులు నిఖిల్ మంతిని కలిసిన వారిలో ఉన్నారు.

# కళపై ఆదరణతో ప్రోత్సాహం ఉండాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** కళపై ఆదరణతో ప్రోత్సాహం, గుర్తింపు ఉండాలని, అది నేటి సమాజంలో లోపించిందని, సంగీత సాహిత్య అధ్యయనం చేపట్టడం మానవని పూర్వజన్మ సుకృతం అని పలువురు వక్తులు పేర్కొన్నారు. పద్మావతి మహిళా వర్సిటీ తెలుగు అధ్యయన శాఖ ఆధ్వర్యంలో సోమవారం తెలుగు సాహితీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగు అధ్యయన శాఖ అధ్యక్షులు ఆచార్య కొలకలూరి మధు జ్యోతి హాజరై దాదాపు 3 శతాబ్దాలుగా శాఖలో సాహితి సమితి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ కార్యక్రమం పటిమ అలవడుతుందన్నారు. తెలుగు సాహితీ సమితి సలహాదారు డా. డి.యువశ్రీ మాట్లాడుతూ సాహితీ సమితి గత 30 సంవత్సరాలుగా కొనసాగుతూ వున్న ఈ కార్యక్రమాలు కోవిడ్ ఫాండమిక్ లాంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా ఆన్లైన్లో జరగడం శాఖ గొప్పతనం అని అన్నారు. డా.వై.పరమేశ్వరయ్య "వాగ్గేయకారుల కవితా వైశిష్ట్యం" అనే అంశంపై మాట్లాడుతూ వాగ్గేయకారుల వాక్కు, గేయాన్ని వారే స్వరపరచుకున్నారని ఇది వాగ్గేయకారుల తత్వమన్నారు. నాటి సాహిత్యం అనేది సంగీత పరంగా ఉండేదని, భగవద్గీతను శ్రీకృష్ణుడు సంగీతంగా ఆలపించారని, రామాయణం కూడా లవకుశల గానం ద్వారా లోకంలో విధితమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.వై.సుభాషిణి, డా.బి.లక్ష్మీ ప్రియ, పి.మాధవి, కె.వసంత శోభారెడ్డి, సి. హెచ్.ప్రవల్లి రాజరాజేశ్వరి బాయి, పీజీ విద్యార్థినులు పాల్గొన్నారు.



# స్కూల్ స్పోర్ట్స్ డే



**యాదమరి, మేజర్‌న్యూస్:** 27 తేది శుక్రవారం స్కూల్ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం, మంగళవారం రెండు రోజులు స్పోర్ట్స్ డే జరుపుకున్నారు. హెచ్.యం.ఎ.పి లలిత అధ్వర్యంలో పి.డి చిట్టిబాబు మార్గ దర్శకతన స్పోర్ట్స్ డే నిర్వహించడం జరుగుతున్నది. బాలురు,బాలికలను వేర్వేరుగా కబడ్డీ, కోకో, వాలి బాల్, షాట్ పుట్,రన్నింగ్,మ్యూజికల్ చైర్స్, ఈకార్యక్రమంను ఉపాధ్య బృందం అందరు దగ్గర ఉండి,విద్యార్డులచే ఆట ఆడించడం జరిగింది అని హెచ్ఎం లలిత తెలియజేసినారు.

# కొండ మల్లీశ్వరస్వామికి అభిషేకాలు



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని మాంబేడు పంచాయతీ డిఆర్ అండ్ కండ్రిగ అరుణగిరి క్షేత్రంలో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీ కొండ మల్లీశ్వర స్వామికి అభిషేక పూజలు చేశారు.సోమవారం స్వామివారినిప్రత్యేకంగా అలంకరించారు. స్వామివారికి పాలాభిషేకం తో పాటు భక్తులు అభిషేక పూజలు చేశారు. ప్రత్యేక అలంకరణలో స్వామివారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ప్రత్యేక పూజలు అభిషేక పూజలు, పుష్పాలంకరణ, హారతి కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు తీర్థప్రసాదాలు అందుకున్నారు. అనంతరం అక్కడే వెలసి ఉన్న శ్రీ ఆంజనేయస్వామినిభక్తులు దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శివ అన్నమయ్య కీర్తనలతో భక్తులను అలరింపజేశారు. కార్యనిర్వాహకులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# అలరించిన ఉపాధ్యాయుల విద్యా ప్రదర్శన

**– ఓజిలిలో ఘనంగా విద్యా సముదాయ సమావేశం**

**–బోధనలో మార్పు రావాలి**

**: ఎంఈఓ శైలజా**



**ఓజిలి, మేజర్‌న్యూస్:** తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు బోధించేట ప్పుడు ఉపాధ్యాయులు సరికొత్త పద్ధతులను అవలంబించాలని మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ) శైలజా పిలుపునిచ్చారు.సోమవారం ఓజిలి ఉన్నత పాఠశాల ఆవరణలో మండల స్థాయి విద్యా సముదాయ సమావేశంఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాలల మహిళా ఉపాధ్యాయులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ప్రాథమిక స్థాయి విద్యార్థుల్లో కనీస అక్షరాస్యత, సంఖ్యా జ్ఞానాన్ని పెంపొందించే జీఎఫ్ఎల్ఎన్ అంశంపై మహిళా ఉపాధ్యాయులు బృందంగా ప్రదర్శించిన నాటిక (స్కిట్) విశేషంగా ఆకట్టుకుంది. క్లిష్టమైన విషయాలను కూడా విద్యార్థులకు సులభంగా, నాటక రూపంలో ఎలా వివరించవచ్చో ఉపాధ్యాయునులు తమ ప్రదర్శన ద్వారా కళ్లకు కట్టినట్టు చూపించారు.ఈ సందర్భంగా ఎంఈఓ శైలజా , ఎంఈఓ ( 2) చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఇటువంటి సృజనాత్మక ప్రదర్శనలు ఉపాధ్యాయుల్లో ఉత్సాహాన్ని నింపుతాయని, వీటిని తరగతి గదుల్లోనూ అమలు చేయాలని ఆకాంక్షించారు. ఈ ప్రదర్శనలో పాల్గొన్న మహిళా ఉపాధ్యాయులను ఆమె ప్రత్యేకంగా అభినందించారు.లిలిఅనంతరం ఎంఈఓలను, ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలు పాఠశాలల ఉపాధ్యాయులు , తదితరులు పాల్గొన్నారు.

# యువతలో క్రీడా స్ఫూర్తి రావాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలు ద్వారా యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందుతుందని పలువురు ప్రముఖులు అభిప్రాయపడ్డారు. జీవకోనలోని విశ్వం హైస్కూలు ప్రాంగణంలో రెండవ ఓపెన్ సౌత్ ఇండియా కరాటే ఛాంపియన్షిప్ 2026 పోటీలు సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ పి సుదర్శనం నాయుడు, విశ్వం విద్యాసంస్థల డైరెక్టర్ ఎన్ విశ్వచందర్ రెడ్డి, ప్రశాంతి స్కూల్ ప్రిన్సిపాల్ షాజహాన్ హాజరై పోటీలను ప్రారంభించారు. అతిథులు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ శారీరక దృఢత్వాన్ని పెరిగేందుకు కరాటే, మార్షల్ ఆర్ట్స్ వంటివి కీలక పాత్ర పోషిస్తాయన్నారు. విజేతలకు విజేతలకు ట్రోఫీలు, పతకాలు, ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా షిటో–ర్యూ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు షిహాన్ డా.ఎం. విజయన్, టోర్నమెంట్ ఆర్గనైజర్లు జెరోమ్, బి.మనోహర్, ఆర్గనైజర్ రత్నాకర్, కోచ్‌లు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.



# తరుచూ పిల్లలకు ఆరోగ్య పరీక్షలు చేయించాలి

**–డాక్టర్ బొల్లినేని కుసుమ**



**చంద్రగిరి, మేజర్ న్యూస్:** పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు తరచూ వైద్య ఆరోగ్య పరీక్షలు చేయించాలని పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బొల్లినేని కుసుమ తెలిపారు. తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం గంగుడుపల్లి, మల్లయ్య పల్లి గ్రామాల్లో ఉన్న పాఠశాలల పిల్లలతోపాటు ఇతర పిల్లలకు ప్రత్యేక ఆరోగ్య పరీక్షలు, ఆరోగ్య సర్వే కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. జిల్లా ఆరోగ్యశాఖ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో 100 మంది విద్యార్థులకు పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. వాటి ఆరోగ్య స్థితిగతులను సమీక్షించారు. సర్వేలో భాగంగా విద్యార్థుల నుంచి మూత్ర సేకరణ చేశారు. అదేవిధంగా వారి ఇళ్లలో వాడుతున్న ఉప్పు నమూనాలను కూడా సేకరించి , వాటిలో అయోడిన్ శాతం ఎంత ఉందో విశ్లేషించడానికి జిల్లా కేంద్రం లో ఉన్న లేబరేటరీకి నమోనాలను పంపారు. హయోడిన్ లోపం వల్ల కలిగే శారీరిక మానసిక సమస్యల పట్ల విద్యార్థులకు గ్రామస్తులకు డాక్టర్ బొల్లినేని కుసుమ విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శిరీష, ఎంపీహెచ్వో శివరాజు, ఎం పి హెచ్ ఎస్ వాసుదేవరెడ్డి, ఎమ్మెల్ హెచ్పిఎస్ దీపిక, ఆరోగ్య సిబ్బంది సంధ్య, ఆశ వర్కర్లు, పాఠశాల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అయోడిన్ పరీక్షలు - డాక్టర్ బాలు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** అయోడిన్(ఉప్పు) వాడకం వల్ల విద్యార్థులకు సూక్ష్మ పోషకాలు లభ్యమవుతాయని శ్రీకాళహస్తి పిహెచ్ సి శ్రీరామ్ నగర్ కాలనీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ బాలు అన్నారు. సోమవారం అయోడిన్ సర్వేలో భాగంగా జిపిఎస్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అయోడిన్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో విద్యార్థులలో పోషక ఆహార స్థితిగతులను అధ్యయనం చేయడానికి అయోడిన్ కి సంబంధించి బృహత్తర కార్యక్రమం చేపట్టామన్నారు. విద్యార్థులకు అయోడిన్ (ఉప్పు) వాడకం వల్ల కలిగే ప్రయోజనాలను తెలియజేశారు. అయోడిన్ లోపం ఉంటే జీవక్రియ మందగిస్తుందని, దీనివల్ల అలసట, అసహనం, బలహీనత, బరువు పెరగడం వంటి సమస్యలు తలెత్తుతాయి అన్నారు. థైరాయిడ్ గ్రంథి సరైన మోతాదులో హార్మోన్ విడుదల చేయాలంటే అయోడిన్ వాడకం తప్పనిసరి అని అన్నారు. అయోడిన్ వాడకం వల్ల అనేక లాభాలు ఉన్నాయని, శారీరక, మానసిక, ఆరోగ్యం, పెరుగుదల, చురుకుదనానికి ఉప్పు ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కళావతి, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.




# వృథాగా తాగునీరు

**– నడి రోడ్డుపై పారుతున్నా పట్టించుకోని అధికారులు**



**నగరి, మేజర్‌న్యూస్:** నగరి మున్సి పాలిటీ పరిధిలో ఉన్నటువంటి కొత్తపేట అన్న మైన్ రోడ్ నందు రామర్ భజన గుడి ఎదురుగా తాగునీరు వృధాగా లీకేజయి గత రెండు నెలలుగా రోడ్డుపై ప్రవహి స్తోంది. దీంతో రోడ్డు గుంతలుగా ఏర్పడడంతో వాహన దారుల గుంతలలో నీరు ఉండడం తెలియక ప్రమాదలకు గురైతున్నారు, ఇటీవల 20 వ తారీకు ఫిబ్రవరి నెల కూడా ఈ ప్రదేశం లో రెండు బైక్ ఢీకొని గాయపడిన వారిని ఆంబులెన్సులు తరలించారు నడిచి వెళ్లే స్థానికులు, ప్రజలు కూడా ఇబ్బందులు పడుతున్నారు. దీనికి సం బంధిచిన నగరి అధికారులు వెంటనే మరమ్మతులు చేపట్టాలని అక్కడ నున్నటివంటి స్థానికులు కోరారు.

### ఇంటర్ సెంటర్ కేటాయింపై సత్యం కాలేజి అభ్యంతరం



**సూళ్లూరు పేట, మేజర్‌న్యూస్:** సూళ్లూరుపేటలోని శ్రీ సత్యం జూనియర్ కళాశాల యాజమాన్యం ఇంటర్మీడియట్ పబ్లిక్ పరిక్షల సెంటర్ కేటాయింపుపై వ్యక్తం చేశారు. తమ కళాశాల లోని 233 మంది విద్యార్థుల్లో 227 మంది ని విక్రమ్ జూనియర్ కళాశాల కేంద్రానికి కెటాయించడంపై సోమవారం శ్రీ సత్యం కాలేజీ యాజమాన్యం ఆందోళన వ్యక్తం చేశారు. ఇంటర్ మొదటి సంవత్సరం పరిక్ష ముగిసిన తరువాత విద్యార్డులతో కలసి తహసిల్దార్ గోఫీనాథ్ రెడ్డిని కలిసి వారి పరిస్థితిని వివరించారు. ఒకే కేంద్రంలో ఎక్కువ మంది విద్యార్థులను కెటా యించడం వల్ల విద్యార్థుల కుటుంబాల్లో ఆందోళన నెలకొం టుందని తహశీల్దార్‌కు తెలిపారు. దీనిపై ప్రభుత్వ సిబ్బందిని వి ధుల్లో నియమించి సింటర్ కెటాయింపు ను పునః సమీక్షించాలన్నారు.

### రోటరీ క్లబ్ కార్యాలయానికి స్థలం కేటాయించండి



**నాయుడు పేట, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో రోటరీక్లబ్ ప్రెసిడెంట్ నాగూరయ్య ఆధ్వర్యంలో క్లబ్ సభ్యులతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ అందుబాటులో లేని కారణంగా డిఆర్ఓ నరసింహులుకు రోటరీ క్లబ్ కు స్థలము మంజూరు చేయమని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. సూళ్లూరుపేట రెవెన్యూ డివిజన్ అధికారి కిరణ్మయి వారికి సభ్యులందరూ ఆర్డీఓ కార్యాలయంలో సంప్రదించి వినతిపత్రం అందించారు. ఆర్డీవో స్థలంఐదు సెంట్లు మంజూరు చేసేందుకు సుముకత వ్యక్తపరిచారు. స్థానిక ఎమ్మెల్యేని కలిసేందుకు ప్రయత్నించగా ఎమ్మెల్యే అసెంబ్లీలో ఉన్నందున మరొక సారి కలిసేందుకు నిర్ణయించుకొనడమైనది. ప్రెసిడెంట్ నాగూరయ్య మాట్లాడుతూ గత 7 సంవత్సరాల నుంచి నాయుడుపేట రోటరీ క్లబ్ తరపున పేద విద్యార్థులకు విద్య, ఒంటరి మహిళలకు అనేక సేవా కార్యక్రమాలు చేశామన్నారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ నాగూరయ్య, రోటరీ క్లబ్ సెక్రటరీ సుబ్రహ్మణ్యం, రోటరీ క్లబ్ సభ్యులు హరి, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



## విభిన్న ప్రతిభా వంతులకు ల్యాప్‌టాప్‌లు పంపిణీ

**చిత్తూరు ప్రతినిధి మేజర్‌న్యూస్:** విభిన్న ప్రతిభావంతులకు లాప్టాప్‌లు జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ భవనంలో అందజేశారు. శాంతిపురం మండలం, బెల్లకోగిల గ్రామనికి చెందిన ఆర్.విజయరాజ్ జెఎస్ఎస్ పాలిటెక్నిక్ కళాశాల నందు మూడవ సంవత్సరం (ఆర్కిటెక్ అసిస్టెంట్) విద్యార్థికి జాయింట్ కలెక్టర్ చేతుల మీదుగా లాప్టాప్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ నరేంద్ర పడేల్, డిఆర్ఓ కే.మోహన్ కుమార్, జిల్లా విభిన్న ప్రతిభ వంతుల శాఖ అధికారి వినోద్ కుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో స్వామి అమ్మవార్లకు శాంతి అభిషేకం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగింపు సందర్భంగా సోమవారం స్వామి అమ్మవార్లకు శాంతి అభిషేకాలు వేదపండితులు, అర్చకులు వైభవంగా నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరస్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఫిబ్రవరి 10 వతేదీ నుండి ఫిబ్రవరి 24 వరకు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, పాలక మండలి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.







## ప్రపంచ రికార్డుకు ఓం శక్తి ఆలయంలో ప్రత్యేక పూజలు



**నగరి, మేజర్‌న్యూస్:** నగరి పట్టణంలో వెలసి ఉన్న ఓం శక్తి ఆలయం నందు మేల్ మరువత్తూర్ ఆధ్యాత్మిక గురువులు బంగారు అడిగిలారు వారి మార్చి మూడున జరుగు 86వ సంవత్సర జన్మదిన సందర్భంగా “ప్రపంచ రికార్డు స్థాయిలో పూజలు” నేడు ప్రపంచంలోని 8,674 పూజ మందిరాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు అందులో భాగంగా నగిరి ఓంశక్తి ఆలయంలో 54మంది మహిళలతో 1008 కుంకుమ అర్చన 108 పుష్పార్చన ప్రత్యేక పూజలు చేశారు. ప్రపంచ శాంతి కొరకు దేశ సౌభాగ్యం కొరకు దేశంలోనే కాకుండా ప్రపంచస్థాయిలో ఉన్నటు వంటి అన్ని పూజా మందిరాలలో సామూహిక ప్రార్థనలు జరిపామని ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు గంగాధరం తెలిపారు. మార్చి మూడో తేదీన మేల్మరువత్తూర్ లో 2000 మందికి ఉచిత పనిముట్లు, వ్యవసాయ ఉపకరణాలు కుట్టు మిషన్ల పేదలకు పంపిణీ చేస్తారని ఈ కార్యక్రమాన్ని ముందుగానే పేరు నమోదు చేసుకోవాలని చేసుకున్న వారికి మాత్రం అవకాశం కలదని తెలిపారు. మార్చి మూడో తేదీన మేల్మరుతుల్లో లక్ష మందికి పైగా అన్నదాన కార్యక్రమం దేవస్థానం నిర్వహిస్తారని ఆయన తెలిపారు. పూజలో పాల్గొన్న మహిళ భక్తులకు అందరికీ జాకెట్టు తోబాటు, కుంకుమ , పసుపు దారాలు, ఆలయ వారు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఓం శక్తి మహిళ భక్తులు, ఆలయ సభ్యులు, సేవకులు, పాల్గొన్నారు.

## కృత్రిమ మేధస్సు చేర్చాలి : వీసీ

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** భౌగోళిక విద్య అభివృద్ధికి సాంకేతికతలతో అభివృద్ధి చెందాలని, అందుకు పాఠ్యాంశాలలో కృత్రిమ మేధస్సును అనువర్తింప చేయాలన విసి ఆచార్య టాటా నర్సింగరావు అన్నారు. ఎస్వీయూ భూగోళశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'సుస్థిర అభివృద్ధి వికసిత్ భారత్ కోసం నీరు, నేల వనరుల నిర్వహణలో జియో స్పేషియల్ టెక్నాలజీస్ అనే అంశంపై మూడు రోజులు జరగనున్న అంతర్జాతీయ సదస్సు సోమవారం సెనేట్ హాల్లో ప్రారంభమైంది. ఈ సమావేశానికి వీసీ ముఖ్యఅతిథిగా విచ్చేసి అతిథులు, అధ్యాపకులతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ నీటి కొరత, నేల క్షీణత, వాతావరణ మార్పు, స్థిరమైన వనరుల నిర్వహణ వంటి సమకాలీన సవాళ్లను పరిష్కరించడంలో జియోస్పేషియల్ టెక్నాలజీలు ప్రధాన భూమిక పోషిస్తున్నాయని తెలిపారు. స్థిరమైన అభివృద్ధి, ఏఐ, రిమోట్ సెన్సింగ్, అధునాతన డేటా విశ్లేషణల మద్దతుపై ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. పోటీ ప్రపంచానికి దీటుగా 3డీ మ్యాపింగ్, స్పేషియల్ మోడలింగ్, ప్రిడిక్టివ్ అనలిటిక్స్, ఉపగ్రహ డేటా వివరణలో విద్యార్థులను సన్నద్ధం చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. అనంతరం దక్షిణ బీహార్ సెంట్రల్ యూనివర్సిటీ వీసీ ఆచార్య కామేశ్వర్నాథ్ సింగ్ వికసిత్ భారత్ను సంభావితం చేయడానికి నేల, నీటి వనరుల శాస్త్రీయ నిర్వహణ ద్వారా ఆహార భద్రతను నిర్ధారించడానికి ఇటువంటి సదస్సులు అవసరమని పేర్కొన్నారు. ఈ సదస్సులో డీజీఎస్ఐ అధ్యక్షులు ప్రొఫెసర్ దీపేంద్రనాథ్, సెక్రటరీ జనరల్ బీసీ వైద్య, రిజిస్ట్రార్ భూపతి నాయుడు, సీడీసీ డీన్ ప్రొఫెసర్ చంద్రాయుడు, అధ్యాపకులు, పరిశోధకులు, పలు ప్రాంతాల నుంచి విచ్చేసి ప్రతినిధులు పాల్గొన్నారు.




## టీటీడీకి రూ.10 లక్షలు విరాళం

**తిరుమల, మేజర్‌న్యూస్:** హైదరాబాద్‌కు చెందిన సాతులూరి తాండవ కృష్ణ మూర్తి అనే భక్తుడు సోమవారం టీటీడీ శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు రూ.10,01,116 విరాళంగా అందించారు. ఈ మేరకు దాత తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో క్యాంపు కార్యాలయంలో అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరికి విరాళం డీడీని అందజేశారు.



## శ్రీవారి పుష్కరిణిలో తెప్పోత్సవాల ట్రయల్ రన్

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమలలో ఫిబ్రవరి 26 నుండి మార్చి 2వ తేదీ వరకు సాలకట్ల తెప్పోత్సవాలు జరుగనున్న నేపథ్యంలో సోమవారం సాయంత్రం స్వామి పుష్కరిణిలో తెప్పల ట్రయల్‌రన్ నిర్వహించారు. టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి ఈ కార్యక్రమంలో పాల్గొని ఏర్పాట్లను పరిశీలించారు. అదనపు ఈవో మీడియాతో మాట్లాడుతూ తెప్పోత్సవాలకు తెప్పలను పూర్తిగా సిద్ధం చేసినట్టు తెలిపారు. ఇంజినీరింగ్, విద్యుత్, ఆలయ అధికారులతో కలిసి తెప్ప సామర్థ్యాన్ని పరిశీలించినట్లు చెప్పారు. తొలిరోజు సీత లక్ష్మణ ఆంజనేయ సమేతంగా శ్రీరామచంద్రమూర్తి, రెండో రోజు రుక్మిణీ సమేత శ్రీకృష్ణస్వామివారు తెప్పలపై విహరిస్తారని వివరించారు. చివరి మూడురోజులు శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామివారు తెప్పలపై భక్తులకు దర్శనమిస్తారని తెలిపారు. మొదటి మూడు రోజులు మూడుసార్లు, 4వ రోజు ఐదుసార్లు, చివరిరోజు ఏడుసార్లు తెప్పలపై ఉత్సవ మూర్తులు విహరించి భక్తులను అనుగ్రహిస్తారని చెప్పారు. కాగా తెప్పోత్సవాల కారణంగా ఫిబ్రవరి 26, 27 తేదీల్లో సహస్ర దీపాలంకార సేవ, ఫిబ్రవరి 28న, మార్చి 01, 02వ తేదీల్లో ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది. ఈ తెప్పోత్సవాల ట్రయల్ రన్‌లో శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, ఈఈలు శ్రీనివాసరావు, సుధాకర్, డిఈ చంద్ర శేఖర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.





జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మీనారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116



## త్యాగాలకు చిరునామా కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ శిక్షణా తరగతులలో భాగంగా ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి గారు పాల్గొని రాబోవు రోజుల్లో కాంగ్రెస్ పార్టీ దేనని ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికుల వలె పనిచేసి పార్టీ పురోగాభివృద్ధి పని చేయాలని, కాంగ్రెస్ పార్టీ అంటే త్యాగాలకు నెలవు అని, భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, సుమారుగా 140 సంవత్సరాల ఘనమైన చరిత్ర కలిగిన ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని వారు తెలిపారు.
ఈ కార్యక్రమానికి అతిథులుగా కేంద్ర మాజీ మంత్రివర్యులు పల్లం రాజు, గారు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు గణేష్ యాదవ్, పాలక్ వర్మ గారు, తిరుపతి జిల్లా డీసీసీ అధ్యక్షులు బాలగురవం బాబు, తిరుపతి నగర అధ్యక్షులు గౌడ పేరు చిట్టిబాబు, చిత్తూరు జిల్లా డీసీసీ అధ్యక్షులు రమేష్ బాబు, చిత్తూర్ నగర అధ్యక్షులు టిక్కీ రాయల్, శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి, మరియు ఇతర జిల్లాల డిసిసి అధ్యక్షులు నగర అధ్యక్షులు పాల్గొన్నారు.

## పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడికి గురి కాకూడదు



వెదురుకుప్పం, మేజర్ న్యూస్: పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడికి గురికాకూడదని వెదురుకుప్పం ఎంపీడీవో ఎల్ పురుషోత్తం అన్నారు. పదవ తరగతి పరీక్షల నూరు రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా మండలంలోని నల్లవెంగనపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పదవ తరగతి పరీక్షలకు సంబంధించి మెలకువలను తెలియజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జై శంకర్, పంచాయతీ అభివృద్ధి అధికారి లక్ష్మీనరసింహ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్వీయూలో బడ్జెట్ పై వర్క్ షాప్

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ఎస్వీయూలోని అర్థశాస్త్ర విభాగంలో రాష్ట్ర బడ్జెట్ 2026 27కు సంబంధించిన వర్క్ షాప్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉపకులపతి ఆచార్య టాటా నర్సింగరావు హాజరై ప్రస్తుతం ప్రభుత్వం పెట్టిన బడ్జెట్ అభివృద్ధికి కొలమానంగా ఉండన్నారు. విద్యారంగం బలోపేతం కోసం ఈ బడ్జెట్ ఊతమిస్తుందని, వర్సిటీలో ఎకనామిక్స్ విద్యార్థులంతా వర్క్ షాప్ లో ఎక్కువగా పాల్గొంటూ రాబోయే సంవత్సరానికి ప్రత్యామ్నాయ బడ్జెట్ ఏర్పాటు చేసే విధంగా ఎదగాలని ఆశించారు. అంతేకాకుండా ప్రభుత్వానికి వివిధ ఆదాయ మార్గాలు వచ్చే విధంగా కొత్త కొత్త పరిశోధనలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు, విశ్రాంత ఆచార్యులు మునిరత్నం నాయుడు, విభాగపతి ఆచార్య రాధిక, ఆచార్య ఆర్ సునీత, ఆచార్య రమేష్ బాబు, ఆచార్య వినోదిని, ఆచార్య సునీత, అకాడమిక్ కన్సల్టెంట్లు, పరిశోధకులు విద్యార్థులు పాల్గొన్నారు.




# పటిష్టంగా మారుతున్న బీసీ సంక్షేమ సంఘం

**-అధ్యక్ష కార్యదర్శుల హర్షం**




**తిరుపతి సిటీ,మేజర్ న్యూస్:** జిల్లాలో ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రోజురోజుకు మరింత పటిష్టమవుతోందని సంఘం తిరుపతి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కంభం లోకయ్య, మార్గాచార్యుల మధు తమ హర్షం వ్యక్తం చేశారు.సోమవారం స్థానిక కపిలతీర్థం సమీపంలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయం నందు తిరుపతి,సత్యవేడు నియోజకవర్గాలకు చెందిన సభ్యులతో సమావేశం నిర్వహించి నూతనంగా బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ..ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకర్రావు ఆదేశాల మేరకు సంఘం బలోపేతమే లక్ష్యంగా సత్యవేడు నియోజకవర్గ అధ్యక్షుడు ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేశామన్నారు. ఇందులో సత్యవేడు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా ఓ.ప్రభు, వరదయ్యపాలెం మండల ఉపాధ్యక్షుడిగా సి. హేమచంద్ర, తిరుపతి నియోజకవర్గ కార్యదర్శిగా వి.పూజా భారతి, తిరుపతి 27వ వార్డు మహిళా అధ్యక్షురాలిగా వై.రాజేశ్వరి,14వ వార్డు మహిళా అధ్యక్షురాలిగా ఎస్.ప్రేమావతి,11వ వార్డు మహిళా అధ్యక్షురాలుగా పి. భువనేశ్వరి,18 వ వార్డు మహిళా అధ్యక్షురాలిగా కే.ధనలక్ష్మి, కార్యదర్శిగా కే.సంధ్య లను నియమించి వారికి నియామక పత్రాలను అందజేయడం జరిగిందన్నారు.బీసీల సమస్యలపై నిరంతరం తమ శక్తి వంచన లేకుండా పోరాడుతామని,బీసీ సంక్షేమ సంఘం బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని నూతన కమిటీ సభ్యులు హామీ ఇచ్చారు.కార్యక్రమంలో సంఘం తిరుపతి జిల్లా ఉపాధ్యక్షుడు ప్రవీణ్,తిరుపతి నియోజవర్గ మహిళా ప్రధాన కార్యదర్శి కే. వసంత,వరదయ్యపాలెం అధ్యక్షుడు గౌతమ్,తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

## సంకల్పం-పలువురికి ఆదర్శం

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** ఎంత సంపాదించామన్న లెక్కలు వేసుకోవడంతో పాటు పలువురికి ఎంతగా సహాయపడుతున్నాము అన్న ఆత్మ విమర్శ సహాయకారిగా నిలుస్తుంది అనడంలో సందేహం లేదు. ప్రతిరోజు రోగులకు తన వంతు సహాయం చేయాలన్న ఆలోచన మొదలైంది. ఆలోచన ఆచరణగా మారింది. వారంలో ప్రతి సోమవారం ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు ఆకలి తీర్చడం తనవంతుగా మండలంలోని కోమరగుంట ఎంపీటీసీ సభ్యులు ముని చంద్రారెడ్డి పెట్టుకున్నారు. వివరాల్లోకెళితే మండలంలోని పచ్చికాపలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి దూర ప్రాంతాల నుండి రోగులు వస్తుంటారు. పచ్చికాపలం నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సుమారు ఒక కిలోమీటర్ పైగా దూరం ఉంది. రోగులకు ఆకలి వేస్తే కాలినడకన ఒక కిలోమీటర్ దూరం నడిచి పచ్చికాపలంకు వచ్చి ఆకలి తీర్చుకునేవారు. దీనిని గమనించిన కొమరగుంట ఎంపీటీసీ సభ్యుడు ముని చంద్రారెడ్డి పచ్చికాపలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే



రోగులకు ప్రతి సోమవారం అన్నదానం చేయాలని సంకల్పించారు. ఆ సంకల్పమే పలువురికి ఆకలి తీర్చుతోందని పలువురు అంటున్నారు. సోమవారం పచ్చికాపలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి కృష్ణ చైతన్య తమ సిబ్బందితో కలిసి దాత ముని చంద్రారెడ్డి పంపిన భోజనాన్ని రోగులకు పంపిణీ చేశారు. ఇటువంటి ఆలోచన ప్రతి ఒక్కరికి కలగాలని ఆశిద్దాం.

# డిమాండ్ల సాధనకు అంగన్వాడీల రిలే నిరాహార దీక్ష

**సత్యవేడు, మేజర్ న్యూస్:** తమ డిమాండ్ల సాధన కొరకు సత్యవేడు ప్రాజెక్టు అంగన్వాడి కార్యకర్తలు సోమవారం మండల కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట సిఐటియు ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో సత్యవేడు ప్రాజెక్టు అంగన్వాడి యూనియన్ కార్యదర్శి నిర్మల మాట్లాడుతూ గత ప్రభుత్వంలో తమ సమస్యలను పరిష్కరించాలని చేపట్టిన ధర్నా కార్యక్రమాలలో కూటమి



పార్టీ మద్దతు తెలిపిన తమ ప్రభుత్వం రాగానే పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. కానీ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్న అంగన్వాడీల సమస్యలు పరిష్కారం చబడలేదని విమర్శించారు.కావున ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీ కార్యకర్తలు హెల్పర్స్ రిలే నిరాహార దీక్షకు దిగినట్లు పేర్కొన్నారు. సుప్రీం కోర్ట్ తీర్పు ప్రకారం అంగన్వాడీలకు కనీస వేతనం 26000 చెల్లించాలని ఈ సందర్భంగా కోరారు.అర్హులైన మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా ప్రమోట్ చేయాలన్నారు. గ్రాట్యుటీ అమలుకు గైడెన్స్ ఇవ్వాలని కోరారు. మే నెల అంతా వేసవి సెలవులుగా ప్రకటించే జీవోను తేవాలన్నారు. లబ్ధిదారులకు నాణ్యతతో కూడిన బియ్యం పప్పు నూనె సరిపడా సరుకులు పంపిణీ చేయాలన్నారు. ప్రీ స్కూల్ పిల్లలకు సాయంత్రం స్నాక్స్ మరియు తల్లికి వందనం పథకం అమలు చేసి ప్రీ స్కూల్ ను బలోపేతం చేయాలి డిమాండ్ చేశారు.పై డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు.

## ద్విచక్ర వాహనదారులకు జరిమానా - ఎస్సై లోకేష్ రెడ్డి

**పలమనేరు మేజర్ న్యూస్ :** పట్టణ సమీపంలోని ద్విచక్ర వాహన లను పలమనేరు అర్బన్ ఎస్ఐ లోకేష్ రెడ్డి తనకి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వాహనాలతో పాటు ద్విచక్ర వాహనాల ను తనిఖీ చేసి రికార్డులు లేని వాహనాలకు జరిమానా విధించారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా లైసెన్సు, ఇన్సూరెన్స్ దానికి సంబంధించిన రికార్డులు సక్రంగా ఉండాలన్నారు. అదేవిధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కూడా తనకి నిర్వహించారు. ద్విచక్ర



వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. రోడ్డు నిబంధనలను తప్పక పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు వాహనాలు వేలం



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మద్యము అక్రమ రవాణాలో పంజాణి పోలీస్ స్టేషన్‌లో పట్టుబడిన కేసులలోని 9 ద్విచక్ర వాహనములు, ఒక కారును నేటి ఉదయం 10 గంటలకు పెద్దపంజాణి పోలీస్ స్టేషన్ ఆవరణలో చిత్తూరు ఎక్సైజ్ సూపర్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో బహిరంగ వేలం వేయనున్నట్లు పెద్దపంజాణి ఎస్ఐ మారెప్ప తెలిపారు. ఆసక్తి గలవారు తగిన రుసుము చెల్లించి వేలములో పాల్గొనవచ్చని తెలియజేశారు.

## విజయవాడ క్రీడా మైదానం పరిశీలిస్తున్న ఎమ్మెల్యే బొజ్జల

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ క్రీడా మహోత్సవాలు సందర్భంగా ఏర్పాట్లను



శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డిపరిశీలించారు. విజయవాడ ఇందిరా గాంధీ మున్సిపల్ స్టేడియంలో జరిగిన ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు, శాప్‌చైర్మన్ రవి నాయుడు, అసెంబ్లీ సెక్రటరీ ప్రసన్నకుమార్‌తో కలిసి వసతులపై సమీక్ష నిర్వహించారు. అనంతరం క్రీడాకారులు ధరించబోయే ప్రత్యేక టీ–షర్టులను జెర్సీలను ఆవిష్కరించడం జరిగింది.

## ద్విచక్ర వాహనదారులకు జరిమానా- ఎస్ఐ

**పలమనేరు మేజర్‌న్యూస్:** పట్టణ సమీపంలోని ద్విచక్ర వాహనలను పలమనేరు అర్బన్ ఎస్ఐ



లోకేష్ రెడ్డి తనకి నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వాహనాలతో పాటు ద్విచక్ర వాహనాల ను తనిఖీ చేసి రికార్డులు లేని వాహనాలకు జరిమానా విధించారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా లైసెన్సు, ఇన్సూరెన్స్ దానికి సంబంధిం చిన రికార్డులు సక్రంగా ఉండాలన్నారు. అదేవిధంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కూడా తనకి నిర్వహించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. రోడ్డు నిబంధనలను తప్పక పాటించాలన్నారు.

## ప్రజల ఫిర్యాదులు ను వెంటనే పరిష్కరించండి

**ఎస్ఆర్ పురం మేజర్‌న్యూస్:** ప్రజల ఫిర్యాదుల ను వెంటనే పరిష్కరించండి అని తాసిల్దార్



లోకనాథ పిళ్ళై అన్నారు ఎస్ఆర్.పురం తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికల భాగంగా సమస్యల అర్జీలపై సిబ్బందికి పలు సూచనలు అందించారు ఈ కార్యక్రమంలో మ్యుటేషన్ 2 రేషన్ కార్డు 3 దారి సమస్య 4 పొసిషన్ సర్టిఫికెట్ 2 ఆన్లైన్ అడంగల్ వన్ బి 3 బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్ 2 మొత్తం 16 అర్జీలు రాగా అందులో 3 సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించడం అయినది మిగిలినవి దశలవారీగా పరిష్కరించబడునని తెలిపారు ఈ కార్యక్రమంలో అర్జీదారులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## తాళ్లపాక పెద్ద గంగమ్మ ఆలయ పాలకమండలి సభ్యులుగా ఆవులపాటి బుజ్జిబాబు

**తిరుపతి, మేజర్‌న్యూస్:** తిరుపతి నగరంలోని శ్రీ తాళ్లపాక పెద్ద గంగమ్మ ఆలయ



పాలకమండలి సభ్యులుగా ఆవులపాటి బుజ్జిబాబు నియమితులయ్యారు. సోమవారం ఆలయ పాలక మండలి సభ్యులు గా బుజ్జి బాబు ప్రమాణ స్వీకారం చేశారు. ఈయన రెండేళ్ల పాటు ఆ పదవిలో కొనసాగనున్నారు. అమ్మవారి ఆశీస్సులతో భక్తులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తామని బుజ్జి బాబు తెలిపారు. జనసేన పార్టీలో గత పది సంవత్సరాలుగా క్రియాశీలకంగా పని చేస్తూ పార్టీ రాష్ట్ర, జిల్లా నేతల దృష్టిలో పడ్డారు. అంతేకాకుండా నాయి బ్రాహ్మణ సమస్యలను పరిష్కరించడంలో ఆయన ముందుంటారు. ఈ నేపథ్యంలో బుజ్జి బాబు సేవలను గుర్తించిన జనసేన పార్టీ అధిష్టానం తాళ్లపాక పెద్ద గంగమ్మ ఆలయ పాలకమండలి సభ్యులుగా నియమించారు. నాకు ఈ పదవి రావడానికి సహకరించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో పాటు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, శ్రీకాళహస్తి ఆలయ పాలకమండలి సభ్యులు పగడాల మురళి లతో పాటు రాష్ట్ర, జిల్లా ముఖ్య జనసేన నాయకులకు ఆవులపాటి బుజ్జిబాబు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అంగన్వాడి సమస్యలు పరిష్కరించాలి - అంగన్వాడి కార్మిక సంఘాలు




**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** అంగన్వాడీలు సమస్యలు పరిష్కరించాలని శ్రీకాళహస్తి కార్మిక సంఘాలు ఐఎఫ్టియు. సిఐటియు. ఏఐటియుసి కార్మిక సంఘాలు నిరసన కార్యక్రమం చేపట్టారు. శ్రీకాళహస్తి అంగన్వాడి యూనియన్ నాయకురాలు డివిజన్ కార్యదర్శి స్వరాజ్యలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలో అంగన్వాడీలు సమస్యలను తాము అధికారులకు వచ్చిన మూడు నెలల్లో పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు పట్టించుకున్న పాపాన పోలేదని ఈ నేపథ్యంలో వారి సమస్యలు అన్ని పరిష్కరించే వరకు పోరాటం కొనసాగుతుందని అన్నారు. ఐఎఫ్టియు డివిజన్ ఉపాధ్యక్షులు స్వర్ణ మాట్లాడుతూ. అంగన్వాడీలకు వేతనాలు పెంచాలనీ, గ్రాట్యుటీ, పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా, సిఐటియు, ఏఐటియుసి ఐఎఫ్టియు యూనియన్ల ఆధ్వర్యంలో నిరసన దీక్ష కార్యక్రమాలు ప్రారంభ మయ్యాయి. ఇందులో భాగంగా శ్రీకాళహస్తి ఏపీ ప్రగతిశీల అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్(ఐఎఫ్టీయు) సిఐటియు ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సిడిపిఓ కార్యాలయం ఎదుట నిరసన దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా దీక్షలో పాల్గొన్న అంగన్వాడి కార్యకర్తలను ఉద్దేశించి సిఐటియు నాయకులు. పుష్ప, రేవతి మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, శిశువులు, పిల్లల ఆరోగ్యాలను కాపాడటంలో ఐసిడిఎస్ లక్ష్యాలను అంగన్వాడీలు ముందుకు తీసుకు వెళుతున్నారని వివరించారు. పాలకులు మాత్రం అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి ఏ మాత్రం నోచుకోవడం లేదని విమర్శించారు. అతి తక్కువ వేతనాలతో వెట్టిచాకిరి చేస్తున్న అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఐఎఫ్టియు నాయకులు సురేఖ కల్పన, శాంతి కుమారి వసంత మణి శ్రీ మాట్లాడుతూ కనీసం కార్మికులుగా కూడా చూడటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పని భారంపెంచి కనీస వేతనాలు మాత్రం అమలు చేయడం లేదని అన్నారు. ఉన్నత న్యాయస్థానాల ప్రకారం గ్రాట్యుటి, పిఎఫ్, ఈఎస్ఐలు అమలు చేయాల్సి ఉందని చెప్పారు. అంగన్వాడీలకు కనీస వేతనం 26000, వర్కర్లకు 20,000 ఇవ్వాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చట్టం ప్రకారం అమలు చేయాలని పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. ట్రేడ్ యూనియన్ నాయకులు నాయకులు జాకీరు గురవయ్య మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అంగన్వాడీలకు హామీలను నెరవేర్చాలని, లేని పక్షాన మా పోరాటాన్ని ఉధృతం చేస్తామని తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో అంగన్వాడి నాయకులు జహీరా, లక్ష్మి, దివ్య, రేష్మ, మోహన్ రాణి పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి వెళ్లాలి...ప్రతి సమస్యను పరిష్కరించాలి- ఎమ్మెల్సీ

**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం నియోజకవర్గంలోని ప్రతి ఇంటికి



నేతలు, టిడిపి కుటుంబ సాధికార సభ్యులు వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని ప్రతిసమస్యను పరిష్కరించాలని కడా పొలిటికల్ చైర్మన్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ ఆదేశించారు. సోమవారం టిడిపి నేతలు, టిడిపి కుటుంబ సాధికార సభ్యులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి పథకాన్ని ప్రజల్లోకి వివరించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. కుప్పం నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగాలే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కుప్పంకు పరిశ్రమలు తీసుకురావడం జరిగింది. పరిశ్రమల వల్ల కలిగే ప్రయోజనాలను ప్రతి ఇంటికి వెళ్లి వివరించాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. కుప్పం నియోజకవర్గంలో గేమ్ చేజర్ హంద్రీ–నీవా అని అలాంటి హంద్రీ–నీవా ద్వారా కృష్ణమ్మ జలాలు కుప్పం రావడంతో రైతులకు కలిగిన లాభాలను వివరించి వారి వద్ద నుంచి వచ్చే అభిప్రాయాలను తీసుకోవాలన్నారు. కుప్పం నియోజకవర్గం లో ప్రజలు ఓటు వేస్తారో లేదో ప్రతి ఇంటికి వెళ్లి ప్రతి ఒక్కరి సమస్యలు తెలుసుకొని వారి సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉందన్నారు. 2024ఎన్నికల్లో 72,000 ఓటర్లు చంద్రబాబుకి వ్యతిరేకంగాపడ్డాయని 2029 ఎన్నికల్లో 52,000 ఓటర్లు చంద్రబాబుకి సానుకూలంగా మలుచుకునే విధంగా మనం పని చేయాలన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం నియోజకవర్గానికి ఇప్పటికే 10రెట్లు అభివృద్ధి చేస్తున్నారని వాటిని ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. టిడిపి కుటుంబ సాధికార సభ్యులకు గుర్తింపు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేవా..?ఎందుకు అందడం లేదు? పరిశీలించి ప్రభుత్వ పథకాలు అందేవిధంగా చేయాలన్నారు. టెలికాన్ఫరెన్స్‌లో టిడిపి నేతలు, టిడిపి సాధికార సమితి సభ్యులు, టిడిపి కార్యకర్తలు ఉన్నారు.

## అంగన్వాడీలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**గూడూరు, మేజర్‌న్యూస్:** అంగన్వాడీ సిబ్బందికి కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కె.అజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం ఉదయం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా గూడూరులోని ఎన్‌జిఓ విశ్రాంతి భవనం ఎదుట అంగన్వాడి కార్యకర్తలు డిమాండ్ల పరిష్కారం కోసం రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అజయ్ కుమార్ మాట్లాడుతూ ఫిబ్రవరి నుండి జరిగే బడ్జెట్ సమావేశాలలో అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ ఆందోళన చేశారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అమలు గర్భిణీలకు, బాలింతలు, చిన్న




పిల్లలకు పౌష్టికాహారం పంపిణీలో అంగన్వాడి వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లు, తమ సేవలు అందిస్తున్నారని తెలిపారు. వీరికి పనికి తగ్గ వేతనం ఇవ్వడంలో ప్రభుత్వాలు మీన మేషాలు లెక్కిస్తున్నట్లు ఆరోపించారు. ధరలు పెరుగుదలకు అనుగుణంగా 2019 నుండి అంగన్వాడీలకు వేతనాలు పెరగలేదన్నారు. వెంటనే అంగన్వాడీలకు వేతనాల పెంపు తదితర సమస్యల పరిష్కారం చేయాలని, 2023 డిసెంబర్‌లో 42 రోజుల పాటు చారిత్రాత్మక సమ్మె నిర్వహించడం జరిగిందని, ఆ సమ్మె ముగింపు సందర్భంగా 2024 జులైలో అంగన్వాడీలకు వేతనాలు పెంచుతామని, ఇతర సమస్యలు పరిష్కారం చేస్తామని ప్రభుత్వం మినిట్స్ కాపీ కూడ ఇవ్వడం జరిగిందని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా అంగన్వాడీలు వేతనాలు పెంచాలని అనేకమార్లు ప్రభుత్వానికి విన్నవించుకున్నా నేటి వరకు వేతనాలు పెంచలేదని విమర్శించారు. బడ్జెట్ సమావేశాలోనైనా అంగనవాడీలకు వేతనాలు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి అధ్యక్ష, కార్యదర్శులు ఏ ఇంద్రావతి, బిఎస్ ప్రభావతి, సిఐటియు గూడూరు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు పామంజి మణి, బివి రమణయ్య, ప్రాంతీయ కార్యదర్శి జోగి శివకుమార్, అంగన్వాడి సెక్టార్ లీడర్లు ఎస్కే ఆశయా బేగం, బి మంగమ్మ, లక్ష్మి, మణికుమారి, హైమావతి, సుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.